# దొంగా..పోలీస్!

దిగజారిపోవడంతో పోలీస్ శాఖ పరువు బజారున పడుతోంది.

**ఆ బైక్ ఏమైందో..**పోలీసులు తనిఖీలు చేసే సమయంలో నిబం ధనలు ఉల్లంఘిస్తే ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకుంటారు. ఇలా పలు కేసుల్లో స్టేషన్‌కు చేర్చే వాహనాలు ఉంటాయి. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ ఇలా పలు విభాగాల పోలీసులు చిక్కిన కాడికి ద్విచక్ర వాహనాలను స్టేషన్‌కు చేరుస్తుంటారు. కొన్నింటిని చేయి తడిపితే వది లేస్తుంటారు. ఆ తంతును పక్కన పెడితే.. జిల్లా వ్యాప్తంగా ఏ స్టేషన్‌లో చూసినా 100 బైక్‌లకు పైనే ఉంటాయి. వీటికి తోడు కార్లు, లారీలు ఏళ్ల తరబడి తుక్కులో కలిసిపోతాయి. పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహ నాలు స్టేషన్ నుంచి పరారైపోతున్నాయి. తాజా ఘటన చూస్తే. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో ఓ ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై దేవీచౌక్‌లోని మెడికల్ షాపునకు వెళ్లారు. మందులు తీసుకొని తిరిగి వెళదామని బైక్ ఎక్కారు. రయ్‌మని పోలీస్ జీపు వచ్చి వాళ్లకు అడ్డంగా ఆగింది. ఓ పోలీసు జీపు దిగి ఒక్క ఉదుటున సాహసంగా వెళ్లి ఆ బైక్ తాళాలు లాక్కున్నారు. భవానీపురం నుంచి మందుల కోసం వచ్చామని, అర్జెంటుగా తీసు కెళ్లాలని కాళ్లావేళ్లా పడినా కనికరించలేదు. ఉదయం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి జరి మానా చెల్లించి బైక్ తీసుకెళ్లాలని చెప్పారు. ఉసూరుమంటూ ఇంటి దారి పట్టిన ఆ యువ కులు.. మరుసటి రోజు ఉదయం స్టేషన్‌కు వెళ్లి రూ.500 జరిమానా చెల్లించారు. కొన్ని తాళాలు టేబుల్‌పై వేసి వాళ్ల బండి తాళాన్ని వెతుక్కో మన్నారు. ఎంత వెతికినా తాళం కనిపించలేదు, బయటకు వెళ్లి చూడగా బండీ లేదు. దీంతో కంగారుపడిన ఆ పోలీసులు జరిమానా రశీదు వెనక్కి తీసుకొని డబ్బులు తిరిగిచ్చేశారు. బండి ఎక్కడుందో వెతుక్కోమని పరీక్ష పెట్టారు. దీంతో ఆ యువకులు ట్రాఫిక్, క్రైం, లా అండ్ ఆర్డర్ స్టేషన్ల చుట్టూ రెండు రోజులు తిరిగినా ఫలితం లేకపోయింది. ఫిర్యాదు చేస్తే వెతుకుతామంటూ పోలీసులే సలహా ఇవ్వడంతో ఆ బైక్ యజ మానికి బుర్ర తిరిగినంత పనైంది. ఎవరితో చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నాడు.

**విడిభాగాలు హుష్‌కాకి..** ఏదైనా బైక్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిందంటే విడిభాగాలకు గ్యారంటీ ఉండదు. ఒక రెండు రోజులు బైక్ స్టేషన్ వద్ద వదిలేస్తే వాహన సామగ్రి అంతా మాయం చేయగల సిద్ధహస్తు లుంటారు.. ఇదేదో దొంగల పనికాదండోయ్.. ఖాకీ ముసుగులో ఉన్న పోలీసుల పనే. పోలీ సులు స్వాధీనం చేసుకున్న వాహనాల్లో కొన్ని పెద్ద కేసుల్లో కోర్టు ఆదేశాలు పాటించాల్సి ఉంటుంది. చిన్న కేసుల్లో అధిక సంఖ్యలో వాహ నాలు స్టేషన్‌కు చేరుతూ ఉంటాయి. కేసు కట్టి ఆ యజమానిని కోర్టులో ప్రవేశపెడితే జరి మానా వేస్తారు. ఆ జరిమానా చెల్లించి.. కొంత సొమ్ము ఖాకీ జేబులో పెడితే గానీ బండి, దా ని తాలూకూ తాళం చెవి కనిపించదు. కొన్ని కేసుల్లోని వాహనాలను తగు ప్రక్రియతో వేలం నిర్వహించవచ్చు. అటువంటి వాహనాల విడి భాగాలకు రెక్కలు వస్తుంటాయి. బ్యాటరీ, టైర్లు, ఇంజన్, హెడ్‌లైటు.. చివరికి సిగ్నల్ లైట్లను కూడా విప్పేసి పట్టుకుపోతారు. ఈ పని ఖాకీలే చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**మితిమీరుతున్న దందా..**

కొందరు ఖాకీల వల్ల జనాల తిట్లు తప్పడం లేదు. రాత్రి వేళల్లో పోలీసుల దందా మరీ మితిమీరుతోంది. ప్రయాణికులను సైతం ఆపేసి ఏవేవో ప్రశ్నలతో మానసిక వేదనకు గురి చేస్తున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలకు కనీసం రశీదు ఇవ్వరు. వాళ్ల ఐడెంటిటీ.. అంటే పేరు, హోదా, పని చేస్తున్న ప్రదేశం వంటివి కూడా చెప్పరు. అధికారులు ఉంటే వారి హోదా, స్టేషను తెలిసిపోతుంది. కానీ సిబ్బంది విష యంలో ఇబ్బంది ఏర్పడుతోంది. బండి తీసుకొని, ఉదయం స్టేషనుకురా అని చెప్పేసి పంపేస్తారు. తర్వాత ఆ బండి ఎక్కడకు వెళుతుందో, అన్ని అవయవాలతో ఉంటుందో లేదో తెలియని పరి స్థితి ఉంది. గతంలో స్వాధీనంలో ఉన్న వాహ నాలు అమ్మేసుకున్నారనే ఆరోపణలు ఓ సీఐపై వచ్చాయి. ఇలాంటివి పరిపాటిగా మారిపో యాయి. దీంతో తమ వాహనం స్వాధీనం చేసుకున్నది పోలీసా? దొంగా? అనే అనుమా నాన్ని బాధితులు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆయా పోలీసు స్టేషన్లలో ఏ కేసుల్లో, ఎన్ని స్వాధీనం చేసుకున్న వాహనాలు ఉన్నా యనే లెక్కాపత్రం లేకపోవడం బాధ్యతా రాహి త్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

# సీఎం అంటే కామన్ మ్యాన్ అని చెబుతున్నా... మీరూ అదే పాటించండి

నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, "30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎందరో అధికారులతో పనిచేశాను. కానీ ఈసారి కలెక్టర్ల ఎంపికకు గతంలో ఎన్నడూ లేనంతగా కసరత్తు చేశాను. ప్రజలు మనపై భారీ అంచనాలతో ఉన్నారు. వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే మీ పనితీరే ముఖ్యం. మీరే నా టీమ్. పనిచేస్తే ప్రోత్సాహం ఉంటుంది, ఫలితాలు రాకపోతే మాత్రం ఉపేక్షించేది లేదు" అని స్పష్టం చేశారు. "సీఎం అంటే కామన్ మ్యాన్ (సామాన్యుడు). మీరు కూడా అదే సూర్తిని అందిపుచ్చుకోవాలి. అహంకారం, ఈగోలకు తావివ్వకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. అన్నింటికీ నిబంధనలు, రూల్స్ అని చూడకుండా మానవీయ కోణంలో ఆలోచించి నిర?యాలు తీసుకోవాలి. అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది" అని చంద్రబాబు హితవు పలికారు. తన గత పాలన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, "1995లో సీఎంగా ఉన్నప్పుడు చాలా కఠినంగా వ్యవహరించేవాడిని. విపత్తుల సమయంలో అధికారుల కంటే ముందు నేనే క్షేత్రస్థాయిలో ఉండేవాడిని. ఆ తర్వాత, హుద్‌హుద్ తుపాను సమయంలో విశాఖలో 10 రోజులు మకాం వేశాను. నాయకులు రిస్క్ తీసుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయి" అని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగంలో అసత్య ప్రచారాలు పెనుసవాలుగా మారాయని, వాటిని మొదటి గంటలోనే గుర్తించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తూ, వారు చెప్పిన అంశాల్లో మంచి చెడులను విశ్లేషించి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పనులను చేపట్టాలని 'పొలిటికల్ గవర్నెన్స్' ప్రాముఖ్యతను వివరించారు. జలవనరులపై ప్రత్యేక ద ృష్టి.. ప్రాజెక్టుల పూర్తికి గడువు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ జలవనరుల శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక్క ఏడాది వర్షాలు తక్కువగా ఉన్నా ఇబ్బందులు రాకుండా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. "గతేడాదితో పోలిస్తే వర్షపాతం తక్కువే అయినా, సమర్థ నిర్వహణతో నీటి సమస్య రానివ్వలేదు. ఇది మంచి పరిణామం" అని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 1,031 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇది మొత్తం సామర్థ్యంలో 79 శాతమని అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని 38,457 చెరువులను వీలైనంత త్వరగా నింపాలని, తద్వారా ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమవుతుందని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును రాబోయే రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. "ఈ ప్రాజెక్టు కోసం ఈ ఏడాది రూ.1,000 కోట్లు, వచ్చే ఏడాది మరో రూ.1,000 కోట్లు కేటాయిస్తాం. వంశధార, నాగావళి, చంపావతి నదులను అనుసంధానించి ఉత్తరాంధ్రలో శాశ్వత నీటి నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలి," అని స్పష్టం చేశారు. అదేవిధంగా, శ్రీశైలం డ్యామ్ భద్రత పనులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, వెలిగొండ, వంశధార, తోటపల్లి వంటి ప్రాధాన్య ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాల సమాచారాన్ని రియల్ టైంలో తెలుసుకునేందుకు మూడు నెలల్లో కొత్త సెన్సర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

కోనసీమ కలెక్టర్‌గా పనిచేశారు. అలానే ఎప్పటినుంచో కలెక్టర్‌గా విధులు నిర్వహించాలని కోరుకుంటున్న రాజాబాబును ప్రకాశం జిల్లాకు, ప్రభాకర్‌రెడ్డిని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా, సిరిని కర్నూలు కలెక్టర్‌గా నియమించింది. రాజాబాబుకు గతంలో క ృషా? జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఉంది. అలానే ప్రస్తుతం కలెక్టర్లుగా ఉన్న ఇద్దరు వేరే జిల్లాలకు బదిలీ అయ్యారు. అనంతపురం జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ బాపట్ల కు, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గుంటూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. పార్వతీపురం మన్యం కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్‌ను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేసింది. ఈసారి బదిలీల్లో 2016 బ్యాచ్‌లో ముగ్గురికి కలెక్టర్‌గా అవకాశం దక్కింది. ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కీర్తి చేకూరిని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఓ ఆనంద్‌ను అనంతపురం కలెక్టర్‌గా పంపారు. మొత్తంగా 2013 బ్యాచ్‌లో నలుగురికి, 2014 బ్యాచ్‌లో ఒక్కరికి, 2015 బ్యాచ్‌లో నలుగురికి కలెక్టర్లుగా అవకాశం దక్కింది.

**30 శాతం మంది మహిళా కలెక్టర్లే** కూటమి ప్రభుత్వం మహిళా అధికారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయం మరోసారి నిరూపితమైంది. కలెక్టర్ల నియామకంలోనూ వారికి పెద్దపీట వేసింది. ప్రస్తుతం 26 జిల్లాల్లో 8 కీలకమైన జిల్లాలకు మహిళలే కలెక్టర్లుగా ఉండడం గమనార్హం. ఇప్పటికే అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా కె.విజయ, ఏలూరు–వెట్రిసెల్వి, పశ్చిమగోదావరి–సి.నాగరాణి, నంద్యాల జిల్లా కలెక్టర్‌గా జి.రాజకుమారి విధులు నిర్వహిస్తున్నారు. గురువారం కొత్తగా మరో ముగ్గురు మహిళా అధికారులు కృత్తికా శుక్లా, ఎ.సిరి, కీర్తి చేకూరిని ప్రభుత్వం నియమించింది. రాజధాని అమరావతి నిర్మాణం మొత్తం గుంటూరు జిల్లా పరిధిలోనే ఉండడంతో ఆ జిల్లా కలెక్టర్‌గా తమీమ్‌ను నియమించింది. పల్నాడు, కర్నూలు, తూర్పుగోదావరి జిల్లాలు కూడా రాజకీయంగా కీలకమైనవే. వాటి కలెక్టర్లుగానూ మహిళలే నియమితులయ్యారు. మరో మహిళా ఐఏఎస్‌ను కలెక్టర్‌గా నియమిస్తే 33 శాతం జిల్లాలకు మహిళలే సర్వాధికారులు అవుతారు.

# క్షేమంగా వచ్చేశారు

రాష్ట్రానికి తీసుకువచ్చారు. గురువారం వరుసగా రెండోరోజున మంత్రి లోకేశ్ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రానికి చేరుకుని తరలింపు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గత రెండు రోజులుగా లోకేశ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. గురువారం కఠ్మాండూ విమానాశ్రయం నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది బయలుదేరారు. "ఇది ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానం. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని దీన్ని ఏర్పాటు చేశారు" అని ఎయిర్ హోస్టెస్ ప్రకటించారు. ఆ వెంటనే ప్రయాణికులంతా... హర్షధ్వానాలతో చంద్రబాబు, లోకేశ్‌కు జేజేలు పలికారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'మేం బయలుదేరాం. వస్తున్నాం' అంటూ సెల్ఫీ వీడియోలు తీసి సన్నిహితులకు సమాచారం పంపించారు. ఈ ప్రత్యేక విమానం గురువారం సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నం చేరుకుంది. వీరిలో 104 మంది విశాఖలో దిగారు. వీరిలో... విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పుగోదావరి, గుంటూరు తదితర జిల్లాలకు చెందినవారు ఉన్నారు. 3 గంటలు ఆలస్యంగా...: విశాఖ ఎయిర్‌పోర్టుకు మధ్యాహ్నం 3గంటలకు రావాల్సిన విమానం సాయంత్రం 6 గంటలకు వచ్చింది. వీరికోసం కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులు 5గంటల నుంచే లాంజ్‌లో కూర్చొని ఎదురుచూశారు. బాధితులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ తదితర నేతలు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తదితరులు స్వాగతం పలికారు. తినుబండారాలు, భోజనం ప్యాకెట్లు అందజేశారు. అందరూ క్షేమంగా వచ్చినందుకు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో అందరినీ స్వస్థలాలకు పంపించారు.

**తిరుపతికి 40 మంది** విశాఖ నుంచి అదే విమానం 40 మందితో రాత్రి 10.55 గంటలకు తిరుపతికి చేరుకుంది. వారికి కూటమి ఎమ్మెల్యేలు, అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. శ్రీవారి ప్రసాదాలను, శ్రీకాళహస్తి ప్రసాదాలను అందించారు.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**– తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11( పల్లె వెలుగు** ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందరరేగా తుమ్మల వెంకటరెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సమస్యతో రైతులు అవస్థలు పడుతున్నారని ఇప్పటికే కొంతమంది రైతులకు యూరియా వేయడంలో ఆలస్యం కారణంగా పంట ఉత్పత్తులు దెబ్బతిని రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో భారీగా నష్టపోతారని పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు .వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ సంవత్సరం రబీలో వ డగండ్ల వాళ్లతో పెద్ద ఎత్తున వేలాది గ్రామంలో పంట నష్టం 50 నుండి 80 శాతం వరకు నష్టం జరిగిందని రైతులకు పెట్టుబడు లు కూడా రాలేదని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇస్తామని పేర్కొని జిల్లాలో 2993 ఎకరాలు ఐదు కోట్ల 72 లక్షలు మంజూరు అయినయని పేర్కొన్నారు. అయినా రైతుల ఖాతాలో నేటికీ జమ కాలేదని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యాసింగి సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వలేదని వాటి కూడా వెంటనే ఇవ్వాలని లేని ఎడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం రాజేందర్ సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ,కుర్ర రాజు, కొట్టేం క ృషా?రావు, కలువల రవీందర్, రామచంద్రావు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ భారీ నిరసన ర్యాలీ

**ములుగు జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 11( నంది పత్రిక )** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ ములుగు జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరి కొండ బలరాం నేతృత్వంలో ఈ ర్యాలీ ఘనంగా వారు నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని, రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి పనిచేస్తున్నా, కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని వారు ఆరోపించారు. ములుగు జిల్లా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన ర్యాలీ సందరరేగా కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలు మార్మోగాయి. బీజేపీ కార్యకర్తలు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని బిజెపి జిల్లా నాయకులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# స్కూల్ గేమ్స్‌పై నిర్లక్ష్యమేల?!

**ఎట్టకేలకు..** 5 నెలల తర్వాత ఎట్టకేలకు ఇటీవల నాలుగు జిల్లాలు హనుమకొండ, వరంగల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్తగా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల నియామకం జరిగింది. మిగతా రెండు జిల్లాలు మహబూబాబాద్, ములుగు జిల్లాలకు ప్రస్తుతం ఉన్న సెక్రెటరీల కాలపరిమితి ఇంకో యేడు ఉండడంతో వారే కొనసాగుతున్నారు. హనుమకొండ జిల్లాకు కాజీపేట మండలం తరాలపల్లి హైస్కూల్ పీడీ వెలిశెట్టి ప్రశాంత్ కుమార్, వరంగల్ జిల్లాకు సారంగపాణి, జనగామ జిల్లాకు జనగామ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పీడీ ఆడెపు శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు జయపాల్ నియమితులయ్యారు. మహబూబాబాద్ జిల్లాకు నెల్లికుదురు మండలం మునిగలవీడు ఉన్నత పాఠశాల పీడీ గండి సత్యనారాయణ, ములుగు జిల్లాకు వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ బలుగు వేణు కొనసాగుతున్నారు. జిల్లాతో పాటు మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రతీ మండలానికి ఒక ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఉంటారు. ఉమ్మడి జిల్లాలోని 75 మండలాలకు ఒక్కొక్కరు చొప్పున నియామకం కావాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇంకా మొదలే కాలేదు. వీరి నియామకాలు పూర్తయితే తప్ప తొలుత మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించే అవకాశం లేదు. కాగా, అండర్–19 (ఇంటర్మీడియట్ విద్య) విద్యార్థుల ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు ఉమ్మడి జిల్లా అంతటికీ ఒక్కరే ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఉంటారు. ఉమ్మడి జిల్లా అండర్–19 కళాశాలల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వెలిశెట్టి ప్రశాంత్ కుమారే నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం డీఈవో వాసంతి ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పోస్టు ఇటీవలే భర్తీ అయింది. ఐఏఎస్ అధికారిణి ఉషారాణి నియమితులయ్యారు.

**కొత్త షెడ్యూల్ ఎప్పుడు?** ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు కొత్త షెడ్యూల్ ఇంకా ఖారారు కాలేదు. జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీలతో జరిగే సమావేశంలో దీనిని ఖారారు చేస్తారు. క్రీడా పోటీల నిర్వహణపై ఇటీవల జూమ్ సమావేశం మాత్రమే జరిగింది.. కానీ పూర్తిస్థాయి సన్నాహక సమావేశం జరగక పోవడంతో తాజా షెడ్యూల్ ఖరారులో జాప్యం జరుగుతోంది. సెప్టెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీతో జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల సమావేశం జరగనున్నట్టు తెలుస్తోంది. ఇందులో షెడ్యూల్ ఖరారైతే తప్ప.. ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం కావు.

**ఆరు నుంచి ఇంటర్ వరకు..** ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5800కుపైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు 250కిపైగా కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థులు అండర్ –14, అండర్ –17 విభాగంలో, ఇంటర్ విద్యార్థులు అండర్–19 విభాగంలో బాల బాలికలకు వేర్వేరుగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. వీటితో పాటు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చదరంగం, టెన్నిస్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడల్లో కూడా పోటీలు జరుగుతాయి. ఇక్కడ ప్రతిభ చాటిన విద్యార్థులు జాతీయ స్థాయి వరకు రాణించేందుకు అవకాశం ఉంటుంది. ఏ ఏ క్రీడలు ఎక్కడ నిర్వహించాలి? మండల స్థాయిలో ఎవరికి బాధ్యతలు అప్పగించాలి? నిధుల ఖర్చు తదితర అంశాలపై జిల్లా సమావేశంలో నిర్వహించి కార్యాచరణ రూపొందించాల్సి ఉండగా ఆ దిశగా అడుగులు పడకపోవడంతో బడుల్లో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధత కనిపించడం లేదు.

# టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి : మంత్రి ఫరూక్

రాష్ట్ర సమగ్రాభివ ృద్ధి టీడీపీతోనే సాధ్యమని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎనఎండీ ఫరూక్ అన్నారు. గురువారం పట్టణంలో పద్మావతినగర్‌లో రూ.1.40 కోట్లతో ఏర్పాటు చేసిన రెండు వరు సల సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా మం త్రి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివ ృద్ధి చంద్రబాబునాయుడితోనే సాధ్య మన్నారు. నంద్యాల పట్టణ అభివ ృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతగానో క ృషి చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రూ.1.40 కోట్లతో పద్మావతినగర్‌లో రోడ్డు నిర్మించారన్నారు. గతంలో చిన్న చిన్న వర్షాలకే మురుగు నీరు రోడ్డుపైకి చేరి ప్రజ లు ఇబ్బందులు పడేవారన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో సమస్య శాశ్వంతంగా పరిష్కారమైందన్నారు. అలాగే రూ.40 లక్షలతో డివైడర్, సందరీకరణ పనులు చేపడతామ న్నారు. అలాగే సంజీవనగర్ నుంచి ఆత్మకూర్ బస్టాండ్ వరకు త్వర లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించ నున్నట్లు ఆయన పేర్కొ న్నారు. పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా సమ్మర్ స్టోరేజి– 2 నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పట్టణా న్ని అన్నివిధాలు గా అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సినల్ కమిషనర్ శేషన్న, ఆర్డీవో చల్లా విశ్వనాథ్, కౌన్సిలర్లు జైనాబీ, శ్రీదేవి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన రాష్ట్ర డైరెక్టర్ నరహరి విశ్వనాథ రెడ్డి, వార్డు ఇనచార్జి మధుసాయి తదితరులు పాల్గొన్నారు.

# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే..

జాతీయ జెండాలోని మూడు రంగులతో కూడిన కండువా!" – బీఆర్ఎస్ ఇచ్చిన అనర్హత పిటిషన్‌కు సంబంధించి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నుంచి నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు.. కాస్త అటు, ఇటుగా ఇచ్చిన వివరణ ఇది. స్పీకర్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు నోటీసులు అందుకోగా, వారిలో 8 మంది ఎమ్మెల్యేలు రాతపూర్వకంగా వివరణ ఇచ్చారు. మిగిలిన ఇద్దరూ వివరణ ఇచ్చేందుకు మరి కొంత గడువు కావాలని స్పీకర్‌ను కోరినట్లు తెలుస్తోంది. వివరణ ఇచ్చిన ఎమ్మెల్యేల్లో తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీ, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల క ృష?మోహన్‌రెడ్డి సహా మరో ఇద్దరు ఉన్నారు. వివరణ ఇచ్చిన వారందరూ.. తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. దానికి సంబంధించిన కొన్ని ఫొటోలు, ఆధారాలను సమర్పించారు. శాసన సభలో బీఆర్ఎస్ సభ్యులు 38 మంది ఉన్నారంటూ అనేక సందరాల్లో కేటీఆర్, హరీశ్‌రావు చెప్పారని, తద్వారా తమను బీఆర్ఎస్ సభ్యులుగానే వారు పేర్కొన్నారని తెలిపారు. నియోజకవర్గ అభివ ృద్ధి పనులపైన అధికార, ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు సీఎంను కలవడం దశాబ్దాలుగా వస్తున్న సంప్రదాయమేనని, తాము కూడా అభివ ృద్ధి పనులపైనే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశామని వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చే వేతనంలో నెలకు రూ.5 వేలు.. పార్టీ ఫండ్ కింద కట్ అవుతాయని, ఈ ఏడాది మార్చి వరకూ తమ వేతనం నుంచి పార్టీ ఫండ్‌ను తీసుకున్నారంటూ సంబంధిత ఆధారాలను సమర్పించారు. అసెంబ్లీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) ఛైర్మన్ పదవిని ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇవ్వడం సంప్రదాయమని, అందువల్లే తనకు పీఏసీ ఛైర్మన్ పదవి ఇచ్చారని అరికెపూడి వివరణ ఇచ్చినట్లు సమాచారం. తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి హాజరయ్యారని స్పీకర్ ద ృష్టికి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే, 8 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణ ఆధారంగా బీఆర్ఎసకు స్పీకర్ కార్యాలయం నోటీసులు పంపినట్లు సమాచారం. బీఆర్ఎసలోనే కొనసాగుతున్నామంటూ ఆయా ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారని, ఆధారాలూ సమర్పించారని పేర్కొంటూ.. విచారణకు పిలిచినప్పుడు హాజరై వాదనలు వినిపించాలని బీఆర్ఎసకు సూచించినట్లు సమాచారం. కాగా, అనర్హత అంశంపై ఒక్కో ఎమ్మెల్యేను స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వయంగా విచారించనున్నారు. ఆ విచారణకు పిటిషన్‌ను దాఖలు చేసిన బీఆర్ఎస్ ప్రతినిధి, ఫిరాయింపు ఆరోపణ ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే.. తమ న్యాయవాదులతో హాజరు కావాల్సి ఉంటుంది. ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత.. తగిన సమయంలో స్పీకర్ నిర?యం తీసుకుంటారని అసెంబ్లీ వర్గాలు తెలాపాయి.

# నోటిఫికేషన్ రావడమే ఆలస్యం..!

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 2న గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితాను గ్రామా యూనిట్ వార్డుల వారిగా ప్రకటించారు. తాజాగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెల్లడించారు. జిల్లాలో 3.53 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు లెక్క తేల్చారు. జిల్లాలో పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన కీలకమైన ఓటరు జాబితాలతోపాటు పోలింగ్ కేంద్రాలు, ఇతర సామగ్రిని కూడా అధికారులు సిద్ధం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడమే తరువాయి అన్నట్లుగా జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉంది. నోటిఫికేషన్ త్వరలో వస్తుందనే ఉత్కంఠ ఏర్పడింది.

**మహిళా ఓటర్లే అధికం** రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామపంచాయతీ, జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గాల ఓటరు జాబితాలను వేరువేరుగా ప్రకటించిన తుది ఓటరు జాబితాల ప్రకారం గ్రామీణ ఓటర్లలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన మహిళా ఓట్లే కీలకం కానున్నాయి. జిల్లాలో జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 260 గ్రామ సర్పంచులు, 2268 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. వీటి పరిధిలో జిల్లా గ్రామీణ ఓటర్లు 3 లక్షల 53 వేల 351 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 170772 మంది, మహిళలు 182559 మంది ఉన్నారు. ఇందులో పురుషుల కంటే మహిళా ఓటర్లు 11787 మంది అధికంగా ఉన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో మహిళలు ఓట్లు అధికంగా ఉండడంతో స్థానిక ఎన్నికల్లో గెలుపు, ఓటములపై మహిళా ఓటింగ్ ప్రభావం చూపనున్నట్లు భావిస్తున్నారు.

**స్థానిక సంస్థలకు ప్రత్యేక పాలన** జిల్లాలో 260 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీలో పాలకవర్గం గడువు గత సంవత్సరం 31 జనవరితో ముగిసిపోయింది.

# వైఎస్సార్‌సీపీ ‘అన్నదాత పోరు’పై భయం ఎందుకు?

## కాటసాని రాంభూపాల్ రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో యూరియా కొరత, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, ఎన్నికల హామీల అమలుపై వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అన్నదాత పోరు కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం అని ఆయన అన్నారు. రైతుల తరఫున మాట్లాడడం, వారికి మద్దతుగా ఆర్డీఓలకు అర్జీలు ఇవ్వడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అవినీతికి పాల్పడటం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని, దీని వెనుక రూ.250 కోట్ల స్కామ్ ఉందని ఆరోపించారు.

**యూరియా కొరత: రైతుల ఆందోళన** కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో ఎన్నడూ యూరియా కొరత ఏర్పడలేదని, రైతులు రోడ్లెక్కి నిరసనలు చేయలేదని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి, ఒక్కో బస్తాపై రూ.200లకు పైగా అదనంగా వసూలు చేస్తున్నారని, దీనివల్ల దాదాపు రూ.250 కోట్ల స్కామ్ జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఈ ఖరీఫ్‌లో 6.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసి ఉంటే రైతులు ఎందుకు రోడ్డెక్కాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ-క్రాప్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలను (ఆర్బీకేలు) నిర్వీర్యం చేసి, ఎరువులను ప్రైవేటు వ్యాపారులకు అప్పగించడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర లేక, టమాటా, ఉల్లి, చీనీ వంటి పంటలు పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నామని ఆయన తెలిపారు.

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ: ప్రజారోగ్యంపై కుట్ర** కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇది రాష్ట్రానికి లక్ష కోట్ల విలువైన సంపదను పక్కదారి పట్టించడం అని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టిందని, ఇందులో ఐదు కళాశాలల్లో తరగతులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. పులివెందుల, పాడేరు కాలేజీల నిర్మాణం పూర్తయిందని, పులివెందుల కాలేజీలో అడ్మిషన్ల కోసం జాతీయ వైద్య కమిషన్ అనుమతి ఇచ్చినా చంద్రబాబు ఆ సీట్లను వద్దంటూ లేఖ రాశారని మండిపడ్డారు. ఇది ప్రజారోగ్యంపై చంద్రబాబు చేస్తున్న కుట్ర అని, కేవలం రాజకీయంగా జగన్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ పనులన్నీ ఆపివేశారని ఆరోపించారు. ఈ మెడికల్ కాలేజీల వల్ల ప్రతి జిల్లాకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, వైద్య విద్యార్థులకు కొత్త సీట్లు లభిస్తాయని ఆయన అన్నారు. ఈ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి అన్ని విధాలా పోరాడతామని, ఈ పోరాటంలో ప్రజలు, ఇతర పార్టీలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

**ఎన్నికల హామీలు: సూపర్‌సిక్స్ ఒక అట్టర్‌ఫ్లాప్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కాటసాని విమర్శించారు. రూ.20 వేల పెట్టుబడి సాయం, రూ.3 వేల నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500, రూ.50 ఏళ్లకే పెన్షన్ వంటి హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. అయినా, సూపర్‌హిట్ పేరుతో ఆరాటంగా బహిరంగ సభ నిర్వహించడం, అది అట్టర్‌ఫ్లాప్ అయిన సినిమాకు విజయోత్సవ సభ లాగా ఉందని ఎద్దేవా చేశారు. పదిహేను నెలల్లో రాష్ట్రంపై దాదాపు రూ.2 లక్షల కోట్ల అప్పులు పెరిగాయని, ఈ డబ్బంతా ఎక్కడికి పోతోందో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ సంపద తగ్గిపోతోందని, కానీ చంద్రబాబు, ఆయన అనుచరుల సంపద పెరుగుతోందని ఆయన ఆరోపించారు.

**ప్రజాస్వామ్యం ఖూనీ: ఎవరి కోసం ఈ పాలన?**

రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అన్న సందేహం కలుగుతోందని కాటసాని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ లేదని, ప్రజాస్వామ్యయుతంగా గొంతు విప్పే పరిస్థితి లేదని, ప్రభుత్వం ప్రజల కోసం కాకుండా దోపిడీదారుల కోసం పనిచేస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చేయాల్సిన కనీస బాధ్యతలను విస్మరించి విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలు ప్రైవేటు వ్యక్తుల దోపిడీకి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యమైందని, హాస్పిటల్స్‌లో మందులు, వసతులు కూడా లేవని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సల సంఖ్య, వైద్య పరిమితిని తగ్గించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త కనకదాసు విగ్రహం ధ్వంసం చేయడాన్ని ఖండించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

### విగ్రహం పై దాడి చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్న ఎంపీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం ధ్వంసం చేయడాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు... ఘటన పై గ్రామస్థులతో ఫోన్ లో మాట్లాడిన ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న గ్రామంలో గొడవలు స ృష్టించెందుకు కొందరు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.. కనకదాసు విగ్రహం పై దాడి చేసిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదన్న ఆయన , దాడికి పాల్పడిన వారిని గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు..

# దంచి కొట్టిన వర్షం...ఆ రెండు గ్రామాలకు రాకపోకలు బంద్



**పాణ్యం,సెప్టెంబర్ 11, పల్లె వెలుగు:** మండలం పరిధిలోని రసూళ్ళ పేట,ఒడ్డుగండ్ల గ్రామాల మధ్య వాగు ఉప్పొంగింది.దాంతో కొన్ని గంటల పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈ వాగు పొంగి పొర్లడంతో మండలంలోని రసూళ్ల పేట,ఒడ్డుగండ్ల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ఈ వర్షాకాలం వచ్చిందంటే ఈ రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.వర్షం పడిందంటే చాలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,అనారోగ్య రీత్యా రోగులు ఆసుపత్రులకు వెళ్లటానికి ఈ ఒడ్డుగండ్ల గ్రామ ప్రజలు నానా అవస్థలు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ రెండు గ్రామాల మధ్య నూతన వంతెన నిర్మించాలని గ్రామల ప్రజలు కోరుతున్నారు.

# కల్లూరులో మండల సర్వసభ్య సమావేశం






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు: పాణ్యం నియోజకవర్గం పరిధిలోని కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కల్లూరు ఎంపీడీఓ నాగశేషాచల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కల్లూరు జెడ్పీటీసీ, ఎంపీపీ, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ నాగశేషాచల రెడ్డితో పాటు మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పనుల పురోగతిని, భవిష్యత్తు ప్రణాళికలను వారు వివరించారు

# మంత్రి నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

## – నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 11. పల్లె వెలుగు:** ):తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం అన్నారు.నేపాల్ లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ బాధ్యతను మంత్రి నారా లోకేష్ కు అప్పగించడం జరిగిందన్నారు.వెంటనే నారా లోకేష్ అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన ఏ పి సచివాలయానికి చేరుకొని, రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారన్నారు.నేపాల్ లోని బాధితులతో మాట్లాడి వారికి నారా లోకేష్ ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారన్నారు.ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ సెంటర్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చూశారని,మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి నారా లోకేష్ చాటి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం అండ, సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి నారా లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారని ఆమె వివరించారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశంసించారు.

**తెలుగువారికి అండగా** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైందని ఆమె అన్నారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారని,కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ క ృషి మరువలేనిదన్నారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసీపీ అధినేత జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని, కనీసం మానవతాద ృక్పథంతో కూడా వ్యవహరించలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శించారు.గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడంలో తండ్రి చూపిన ఆదర్శ బాటలో నారా లోకేష్ నడిచారని ఆమె పొగిడారు.

# పబ్లిక్ టాయిలెట్స్ (స్కావెంజర్స్) సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం ఆగదు . ఏఐటీయూసీ.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఈశ్వరమ్మ అధ్యక్షతన పబ్లిక్ టాయిలెట్స్ సమావేశం జరిగింది .ఈ సమావేశమునకు ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా మాజీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి మురళీధర్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది .అనంతరం పై నాయకులు మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్స్ వాళ్ళ కు కనీస వేతనం 16 వేల రూపాయలు ఇవ్వాలని, వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని, వారికి పిఎఫ్ , ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ టాయిలెట్స్ ( స్కావెంజర్స్) 40 మంది పాల్గొన్నారు.

# రైతుల నుండి కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లు, ఇతర జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలి



## ఉల్లి పంట తీసుకొని వచ్చే రైతులు ఖచ్చితంగా ఆరబెట్టిన వాటిని మాత్రమే మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రైతుల నుండి కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లు, ఇతర జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..గురువారం కర్నూలు మార్కెట్ యార్డు లో రైతులు తెచ్చిన ఉల్లి ఉత్పత్తులను పరిశీలించి, రైతులతో మాట్లాడి, అనంతరం అధికారులు, ట్రేడర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ రైతులు తీసుకొని వచ్చిన ఉల్లి పంటను పరిశీలిస్తూ, ఎన్ని రోజులు అరబెట్టారని కలెక్టర్ రైతులను ఆరా తీశారు...డ్యామేజి అయిన ఉల్లిని పరిశీలిస్తూ, ఆరబెట్టకుండా మార్కెట్ యార్డ్ కు తీసుకువస్తే డ్యామేజి అవుతుందని, అలా కాకుండా బాగా ఆరబెట్టిన పంటను మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వస్తే మంచి రేటుకు విక్రయించడానికి అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. మార్కెట్ యార్డ్ లోకి ఉల్లి పంట తీసుకొని వచ్చే ప్రతి రైతు ఉల్లిని బాగా ఆరబెట్టి తీసుకొని రావాలని కలెక్టర్ రైతులను కోరారు...అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ, ఉల్లి నాణ్యతను పరిశీలించి, ఏ, బి గ్రేడ్లుగా విభజించి, నాణ్యత బాగా ఉన్న ఉల్లిని ఇతర జిల్లాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మార్కెటింగ్ ఏడి నిర్దేశించిన ఇండెంట్ ప్రకారం రైతు బజార్లకు ఉల్లిని తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్ డిఎం ను ఆదేశించారు... ఎప్పటికప్పుడు మార్కెట్ యార్డ్ లో ఉన్న ఉల్లిని తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఫీల్డ్ లెవెల్ లో విజిట్ చేసి నార్మ్స్ ప్రకారం ఉల్లి పంట ను 110 రోజులు పండించిన తర్వాత తీసుకొని వస్తున్నారా? లేదా అని వెరిఫై చేసి సర్టిఫై చేసి పంపాలని కలెక్టర్ జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు..ట్రేడర్లు తక్కువగా కొనుగోలు చేస్తున్నారని, నాణ్యత బాగా ఉన్న ఉల్లిని ఎక్కువ ప్రమాణంలో ట్రేడర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, మార్క్ ఫెడ్ డిఎం రాజు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..



# పని ఒత్తడి భరించలేము

## గ్రామ వార్డు సచివాల ఉద్యోగులు ఆందోళన

## ఇంటింటికి వెళ్లలేము



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 11** పని ఒత్తడి భరించలేమని ఇంటింటికి వెళ్లలేమని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు గురువారం ఆదోని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందరరేగా సచివాలయ ఉద్యోగి రాష్ట్ర జేఏసీ నాయకులు రవి మాట్లాడుతూ గతంలో వైసిపి పథంలో వాలంటీర్లు ఉండేవారు వారు ఇంటింటికి వెళ్లి పని చేసే వాళ్ళని ఇప్పుడు ఆ పని మేము చేయలేమని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఆందోళనకు చెందుతున్నమన్నారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు ఉద్యోగస్తులను ఇంటింటికి వెళ్లి పనులు చేయాలని పనిని వ్యతిరేకిస్తున్నామన్నారు అలాగే ఇప్పుడు మేము దాదాపు 20 గంటలు పని చేస్తున్నామని వర్షాకాలం లో కూడా డ్యూటీకి వెళ్తూ అనారోగ్యానికి గురి అవుతున్నామన్నారు మాకు గత ప్రభుత్వం మాకు రెండు ఇంక్రిమెంట్ ఇవ్వలేదని ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలో అయితుంది ఈ ప్రభుత్వమైనా మాకు రావాల్సిన రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు అలాగే ఆరు సంవత్సరం ఉద్యోగలు చేస్తున్న కాబట్టి మాకు ప్రమోషన్ జూనియర్ అసిస్టెంట్ల క్యాడర్లో ఇవ్వాలన్నారు మా డిమాండ్లన్నీ 15 రోజులు లోపు పరిష్కరించాలని లేనిపక్షంలో మేము నిర?యం తీసుకుంటాము కార్యచరణ ముందు తెలియజేస్తామన్నారు

# “రూ.1.40 కోట్లతో నిర్మించిన పద్మావతి నగర్ రోడ్డు ప్రారంభం








## - టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నంద్యాల సమగ్ర అభివృద్ధి సాధ్యం - మంత్రి ఎన్ఎండి ఫరూక్”

నంద్యాల. పల్లె వెలుగు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో రూ. 1.40 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసిన రెండు వరుసల సీసీ రోడ్డును రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, నంద్యాల శాసనసభ్యులు శ్రీఎన్ ఎం డి ఫరూక్ ఘనంగా ప్రారంభించారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి పద్మావతి నగర్ రోడ్డును ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ కేవలం ఒక సంవత్సరం లోపలే పద్మావతి నగర్ రోడ్డు నిర్మాణాన్ని రూ. 1.40 కోట్ల రుపాయల నిధులతో పూర్తి చేయగలిగామని తెలిపారు. గతంలో చిన్న వర్షానికే మురికినీరు చేరి ప్రజలకు ఇబ్బందులు కలిగేవి, ఈ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్య శాశ్వతంగా పరిష్కరించబడిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రూ. 40 లక్షల నిధులతో డివైడర్ మరియు సుందరీకరణ పనులు చేపడతామన్నారు. అదేవిధంగా సంజీవ్ నగర్ గేట్ నుండి ఆత్మకూరు బస్టాండ్ వరకు కొత్త సీసీ రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు. నంద్యాలలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు త్రాగునీటి కష్టాలు తలెత్తకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్-2 నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి అందజేశామని, ఆ ప్రాజెక్టు మంజూరైతే నంద్యాల ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. నంద్యాలలో ప్రతి వార్డులో రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణం జరుగుతోందని, పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. అనంతరం పద్మావతి నగర్ రోడ్డు నిర్మాణాన్ని అతి తక్కువ సమయంలో పూర్తి చేసిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దూదేకుల జైనాబీ, శ్రీదేవి, టీడీపీ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్, పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్,నరహరి విశ్వనాథ్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ మధు సాయి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ జయన్న, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నెరవాడ రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు

## వాహనదారుల ఇబ్బంది.



పాణ్యం, సెప్టెంబర్ 11, పల్లె వెలుగు: మండలం పరిధిలోని నెరవాడ గ్రామ సమీపంలో రైల్వే బ్రిడ్జి కింద గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి అధిక వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో వాహనాదారులు, పాదాచారుల రాకపోకులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ ప్రజలు నిత్యం ఈ రైల్వే బ్రిడ్జి క్రిందనే రాకపోకలు, ప్రయాణం కొనసాగించాల్సి ఉంది బ్రిడ్జి కింద వర్షపు నీరు ప్రవహిస్తూ నీరు నిలువ ఉండటం చేత ఈ గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. ఈ రైల్వే అండర్ బ్రిడ్జిల నుంచి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,సమస్య పరిష్కరించాలని గ్రామ ప్రజలు రైల్వే అధికారులను, నాయకులను కలిసి సమస్యను వివరించి వినతి పత్రాలు అందించిన శాశ్వత పరిష్కారం మాత్రం దక్కలేదు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నడుము లోతు నీళ్లు చేరి రాకపోకలు ఇబ్బందిగా మారిందన్నారు. కనుక సమస్య లేకుండా వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నందమూరి నగర్ ను మంత్రి పార్క్ గారు దత్తత తీసుకోవాలి. సిపిఐ .



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ ను నంద్యాల జిల్లా మంత్రి అయిన ఫారుక్ దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలియజేశారు . నందమూరి నగర్ లోని రహదారులన్నీ వర్షపు నీటిలో బురదతో ఇబ్బందులకు గురి అవుతుంటే నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్నా, సహాయ కార్యదర్శి ఓబులేసు, నాయకులు జాన్, ఖలీల్, ఇక్బాల్ తదితరుల ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నందమూరి నగర్ గతంలో టిడిపి ప్రభుత్వం 1983లో అధికారంలో ఉన్నప్పుడు నందమూరి నగర్ ఏర్పాటు అయిందని తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు అభివృద్ధి శూన్యమని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వచ్చిన ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని , ఇప్పటికీ మారుమూల ప్రాంతం వల్లే మౌలిక వసతులకు నోచుకోలేదు అన్నారు. ముఖ్యంగా నందమూరి నగర్ లోని జండా మాన్ ఎదురుగా శివాలయం వెనుక భాగాన రెండు నిలువు రోడ్లు వేసినారు, ఒకవైపు కాలువ వేసి మరో పక్క వదిలేసినారని, అలాగే 8 అడ్డరోడ్లు సిసి రోడ్లు లేక చిన్నపాటి వర్షానికి మోకాళ్ళ లోతు వర్షపు నీటిలో, బురదలో, విష పురుగులతో, దోమలతో, తేళ్లతో, డెంగ్యూ, మలేరియా వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు .మున్సిపల్ అధికారులు వారితో అనేక రకాలుగా పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తారు కానీ వారికి మౌలిక వసతులు కల్పించారు. ఇప్పటికైనా మంత్రి ఫారుక్ మా బాధలు పట్టించుకోని మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు .

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తాం

## ఇది ఓర్వలేక ప్రభుత్వంపై ఇష్టానుసారంగా తప్పుడు వార్తలు రాస్తున్నారు నిబంధనల మేరకే సంస్థలకు భూముల కేటాయింపులు జరుగుతున్నాయి అసత్య వార్తలు రాసినంత మాత్రాన అభివృద్ధిని అడ్డుకోలేరు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ..మీడియా సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్‌తమ ప్రభుత్వంలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అమరావతిలోని సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీఐఐసీ ద్వారా ఇష్టానుసారంగా పలు సంస్థలకు భూములు కట్టబెట్టేస్తున్నారని ఇటీవలె సాక్షి పేపర్లో కథనాలు రావడంపై మంత్రి టి.జి భరత్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలను అనుగుణంగానే పరిశ్రమలు పెట్టే సంస్థలకు భూకేటాయింపులు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. 15 నెలల్లో 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం విధానాల వల్ల ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు రాని పరిస్థితి ఏర్పడితే.. తమ ప్రభుత్వం వచ్చాక పూర్తి అనుకూల



వాతావరణం కల్పించి పారిశ్రామికవేత్తలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి వచ్చేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి ప్రాజెక్టులు తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, తమ టీం ఎంతో కష్టపడుతుందన్నారు. ఈ.డీ.బీని గత ప్రభుత్వం తుంగలో తొక్కేసిందని, తమ ప్రభుత్వం వచ్చాక సెట్ చేశామన్నారు. ఒక కంపెనీకి భూములు ఇచ్చేయడం అంత ఈజీగా జరిగిపోదని అందుకు ఎన్నో నిబంధనలు ఉంటాయన్నారు. ఆ కంపెనీ పెట్టుబడి, ఉద్యోగావకాశాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకుంటా మన్నారు. పరిశ్రమ నిర్మాణం పూర్తి చేసిన తర్వాతనే సేల్ డీడ్ కంప్లీట్ అవుతుందన్నారు. ఇఫ్కో కిసాన్ అనేది కోఆపరేటివ్ సొసైటీ అని తెలిపారు. 5 కోట్ల మంది రైతులు ఈ సొసైటీలో ఉన్నారన్నారు. తమ ప్రభుత్వం తెచ్చిన పార్క్ పాలసీ కింద ఇఫ్కో అప్లై చేసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ 10వేల కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని, దాదాపు 70 వేల మందికి ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. వేలాదిగా ఉద్యోగాలు వచ్చే ఈ కోఆపరేటివ్ సొసైటీపై అనవసరంగా తప్పుడు కథనాలు రాశారన్నారు. వీటి ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకున్నారన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే దీంట్లో తప్పేముందో రాసిన పేపర్, రాయించిన వారు సమాధానం చెప్పాలన్నారు. ఇక హెచ్.ఎఫ్.సి.ఎల్ ఎంతో పెద్ద కంపెనీ అన్నారు. ఈ కంపెనీ టెలికాం, బ్రాడ్ బ్యాండ్, 5జీ సొల్యూషన్స్, స్మార్ట్ సిటీస్, రక్షణ రంగాల్లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలుస్తోందని, ఈ కంపెనీకి ఒక ఎకరాన్ని రూ. 7 లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఈ కంపెనీ ద్వారా రాయలసీమ ప్రాంతంలో వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక అలీప్ లాంటి పెద్ద ఆర్గనైజేషన్ పై ఇష్టానుసారంగా వార్తలు రాశారన్నారు. హైదరాబాద్‌లో 10 వేల మంది ఈ ఆర్గనైజేషన్ కింద పనిచేస్తున్నారన్నారు. కర్నూలుకు వచ్చి పరిశ్రమ పెట్టాలని తాను ఈ కంపెనీ వారికి కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కంపెనీకి ప్రభుత్వ నిబంధనల మేరకే భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎక్కడా నిబంధనలు అతిక్రమించలేదన్నారు. ఇక వరాహ్ అక్వా ఫార్మ్స్‌కు భూకేటాయింపులు చేశారన్న దానిలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. వారి సొంత భూమినే ప్రభుత్వం తెచ్చిన ప్రైవేట్ పార్క్స్ పాలసీ కింద డెవలప్ చేస్తామని ముందుకొచ్చినట్లు చెప్పారు. జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారు భూమిని ఎన్.సి.ఎల్.టి నుండి వేలంలో దక్కించుకున్నారన్నారు. ఏపీఐఐసీ భూములు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు సెట్ చేస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలను ఎంతో ఒప్పించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా తాము కృషి చేస్తున్నామన్నారు. తీరిక లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు రివ్యూలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని వారి పత్రికల్లో ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయించాలన్నారు. లేదంటే వారికి ప్రజలు ఎప్పటికీ విశ్వసించరన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి తప్పుడు వార్తలు రాసే సాక్షి పేపర్, ఛానల్‌ను బ్యాన్ చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎప్పటికీ తమ కూటమి ప్రభుత్వం కొనసాగితే ప్రజలు కోరుకున్న అన్ని విధాలుగా రాష్ట్రం ముందంజలో ఉంటుందన్నారు.

# రేపు పట్టణ ప్రణాళిక సమస్యలపై ఓపెన్ ఫోరం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

## పౌరుల సమస్యలకు సత్వరమే పరిష్కారం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో పౌరుల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు శుక్రవారం “ఓపెన్ ఫోరం” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎస్బిఐ ఉద్యోగుల కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్, నిర్మాణ అనుమతులు వంటి సేవలలో తలెత్తుతున్న ఇబ్బందులపై పౌరులు తమ సమస్యలను నేరుగా చెప్పవచ్చున్నారు. పౌరుల ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని కమిషనర్ తెలిపారు. నగర ప్రజల నుండి అందిన సూచనలు, ఫిర్యాదులు మున్సిపల్ పాలనలో పారదర్శకత పెంచడమే కాకుండా వేగవంతమైన సేవలందించేందుకు తోడ్పడతాయని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి



హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్11 ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో గత మూడు నెలల క్రితం కనకదాసు విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది ఈ విగ్రహ ప్రతిష్టాపన చేయడం జీరి?ంచుకోలేని కొందరు అసూయపరులు గ్రామంలోని వ్యక్తులే అర్ధరాత్రి కనకదాసు విగ్రహాన్ని చెయ్యి విరుగొట్టి ధ్వంసం చేయడం జరిగిందని గ్రామ ప్రజలు ఆరోపించారు ఈ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అల్లరి మూకలను దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆలూరు ఎస్సై మహబూబ్ బాషా కు ఫిర్యాదు చేయడం జరిగింది ఇందుకు ఎస్ఐ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు దురదృష్టకరమని ఈ ఘటనకు పాల్పడిన దుండగులను గుర్తించి శిక్షిస్తామని తెలిపారు అనంతరం మనేకుర్తి గ్రామ సర్పంచ్ తనయుడు దేవేంద్రప్ప, మదసి,మదరి కురువ సంఘం నాయకులు దేవేంద్రప్ప, అయ్యాలప్ప, ఎస్కే గిరి మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా విభేదాలు ఉంటే చర్చించి పరిష్కరించుకోవాలి తప్ప విగ్రహాలను ధ్వంసం చేసే సాంస్కృతి మంచి పద్ధతి కాదని శ్రీ శ్రీ భక్త కనకదాసు కుల మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాలను మెప్పు పొందిన ఆరాధ్య దేవుడని ఇలాంటి మహోన్నతమైన కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు ప్రోత్సహించిన వారిని ఈ కనకదాసు క్షమించదని కచ్చితంగా కనకదాసు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఏదైనా ఉంటే గ్రామ అభివృద్ధి కొరకు పోటీ పడాలి తప్ప ఇలాంటి నీచమైన పనులు ఇలాంటి చేతకాని దద్దమ్మలా విగ్రహాలను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని ఈ విగ్రహాన్ని ధ్వంసం చేసిన అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని అలాగే మరొకరు ఇలాంటి ఘటనలకు పాల్పడకుండా ఉండేవిధంగా కఠినంగా శిక్షించాలని కుల సంఘం నాయకులు గ్రామ ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో కురువెల్లి మల్లికార్జున, రాజు, మహానంది లింగ, ఎంపీటీసీ శ్రీరాములు, నాగేంద్ర, మంగన్న, చంద్ర, ఉల్తప్ప , గోవిందు, పలువురు నాయకులు పాల్గొన్నారు..

# ఫారెస్ట్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.



రుద్రవరం. పల్లె వెలుగు : విధి నిర్వహణలో అమరవీరులైన ఫారెస్ట్ సిబ్బంది త్యాగాలు మరువలేనివని రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ముత్తుజావలి అన్నారు. గురువారం జాతీయ ఫారెస్ట్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని రుద్రవరంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అమరవీరులను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజి ఆఫీసర్ ముత్తుజా వలి మాట్లాడుతూ అటవీ అధికారుల త్యాగాలు మరియు సేవలనుగుర్తు చేసుకుని వారిని ఆదర్శంగా తీసుకొని విధులు నిర్వహించాలన్నారు. విధుల్లో భాగంగా అడవుల్లో సంచరించే సమయంలో అటవీ మరియు వన్యప్రాణుల నిర్వహణలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు శ్రీనివాసులు రెడ్డి, మక్తర్ భాష, రామకృష?, రాణెమ్మ, మాబు ఖాన్, బీట్ ఆఫీసర్లు, సురేంద్ర గౌడ్, జేమ్స్ పాల్, నాగ హుస్సేనయ్య, నరసింహారెడ్డి, మదన్ గోపాల్, ప్రొటెక్షన్ వాచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం.



రుద్రవరం.పల్లె వెలుగు : మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయా శాఖలకు చెందిన పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం ఆయా శాఖలకు చెందిన పలువురు అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఇంచార్జి ఎంపీడీవో సుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామాలలో వర్షా కాలం పరిస్థితులను అనుసరించి పారిశుద్యం, త్రాగునీటిపైన అలాగే మధ్యాహ్న భోజనం పై అధికారులు ప్రజలకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ రఫీ, పి ఆర్ ఏ ఈ కమాల్ సాహెబ్, ఎంఈఓ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షుద్రక్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, పశువైద్యాధికారి మనో రంజన్ ప్రతాప్, విద్యుత్ రాజశేఖర్,జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, ఉపాధి ఏపీవో గౌరీ భాయ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు, పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుమారునికి

## నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచితసీటు



ఆత్మకూరు 11 సెప్టెంబర్ పల్లెవెలుగు, ఆత్మకూరు పట్టణం నకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ వాల్మీకి నాగరాజు కుమారుడు వాల్మీకి ఓంప్రకాష్, నంద్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మెడిసిన్ సీటు సాధించాడు. గతంలో ఏపి ఆర్ జె సి పరీక్షలో రాష్ట్రస్థాయిలో 56వ ర్యాంక్, ఈ ఏ పి సెట్ లో 304వ ర్యాంక్ సాధించిన ఓంప్రకాష్, తన కృషి, క్రమశిక్షణతో ప్రతిభనుచాటుకున్నాడు. జర్నలిస్టుల పిల్లలు ఏ రంగంలోనూ తక్కువ కాదని తన విజయంతో నిరూపించాడు. తన విజయంపై ఓంప్రకాష్ మాట్లాడుతూ తల్లి తండ్రుల ప్రోత్సాహం, పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూబలాన్నిచ్చాయి. ముఖ్యంగా మా తాతగారు రిటైర్డ్ ఎమ్మార్వో రామన్న గారి ప్రోత్సాహమే నా విజయానికి ప్రధాన కారణం”అనిఅభిప్రాయపడ్డాడు. ఓంప్రకాష్ సాధించిన ఈ విజయంతో వాల్మీకి కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం జర్నలిస్టు వర్గం గర్వపడుతోంది. అతని సాధన అనేకమంది విద్యార్థులకు మార్గదర్శకం కావాలి.

# కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేస్తే సహించం

## ఈ దాడి మా జాతికే అవమానం.

## విగ్రహ ధ్వంసం పై మండిపడ్డ కురవ సంఘం నాయకులు.



ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 11 ఆలూరు నియోజకవర్గం లో మనేకృతి గ్రామంలో నిన్న రాత్రి కనకదాసు విగ్రహంపై ధ్వంసం చేసిన అకంతుకులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని రాష్ట్ర టీడీపీ బీసీ కురువ సాధికారిత కమిటీ డైరెక్టర్, ఆదోని కురవ సంఘం మండల అధ్యక్షులు చాగి. మల్లికార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున కురువ సంఘం జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ఈ విగ్రహం చేయడం మా జాతికే అవమానం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భక్త కనకదాసు కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాంటి కుల దైవం అయినటువంటి కనకదాసు విగ్రహ ధ్వంసాన్ని మీము అభిమానించే ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు గా భావిస్తున్నామన్నారు. విగ్రహాన్ని మా కుల దైవమైనటువంటి కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను, వెంటనే పోలీసులు గుర్తించి అలాంటివారిని తక్షణమే చర్యలు తీసుకొని శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రహదంశం చేసిన వాళ్ళనీ శిక్షించడమే కాక, వారిచే ఆ స్థానంలోనూతన విగ్రహాన్ని చేపట్టేలా చేరలు తీసుకోవాలని చెప్పి డిఎస్పి వెంకటరమణ, కోరడం జరిగింది. కార్యక్రమంలో కురువ సంఘం కులస్తులు జిల్లా నాయకులు మండల డివిజన్ గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.”





## సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశించారు.ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిస్థాయిలో పోలీసుల సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు.కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయి.ఫేక్ లింక్స్, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిల్, బ్యాంకింగ్ మోసాలు, సోషల్ మీడియా వేదికగా వచ్చే మోసపూరిత ఏపీకే ఫైల్ మొదలైన అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఅని సూచించారు.మహిళల భద్రత, సురక్షిత జీవనం లక్ష్యంగా “శక్తి” మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చుని ఇది 24/7 పనిచేస్తుందని తెలిపారు. అత్యవసర సమయంలో ?? బటన్ నొక్కగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం వెళ్లి, ఆపదలో వున్నవారు రక్షించబడతారు. మహిళలు, యువతులు ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ప్రతి మహిళ స్వీయ రక్షణకు శక్తి యాప్‌ను వినియోగించాలని తెలిపారు.



## విధులు నిర్వర్తిస్తున్న ఆర్ అండ్ బి అధికారి పై దాడి

### మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

### ఇల్లు ఖాళీ చేయించడానికి వస్తే నిన్ను బతకనివ్వం



**కర్నూలు సెప్టెంబర్ 11 పల్లె వెలుగు క్రైమ్** కర్నూలు పట్టణంలోని బి క్యాంప్ ప్రాంతంలో ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తున్న ఆర్ అండ్ బి అధికారిపై దాడి జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్రం సుమారు 8 గంటల 15 నిమిషాల సమయంలో బి క్యాంప్ అరోరా నగర్, విజ్ఞాన మందిరం సమీపంలోని మొదటి లైన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ క్వార్టర్స్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని ఖాళీ చేయించాలనే పై అధికారుల ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆర్.వి. రమణ (58) ఆటోలో మైక్ ద్వారా ప్రకటనలు చేస్తూ తిరుగుతుండగా ముందస్తు పథకం ప్రకారం జమీలా, సునీత మరికొందరు మహిళలు పురుషులతో కలిసి తను వెళ్తున్న ఆటోను అడ్డగట్టి “ఇది మా ఇల్లు, మమ్మల్ని ఎవరు ఖాళీ చేయలేరు” అంటూ వాగ్వాదానికి దిగారు. ఆ తర్వాత ఆగ్రహంతో ఆటోలో ఉన్న మైక్ సెట్‌ను బయటకు తీసి పగులగొట్టారు. అంతటితో ఆగక గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి రమణ తలకు గాయపరచగా, మరికొందరు కాళ్లతో, చేతులతో కొట్టి కిందపడేశారు. దాడి నుండి తప్పించుకున్న రమణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, కర్నూలు మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విధి నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన జమీలా, సునీత మరియు ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**దాడి చేయడం హేయమైన చర్య**

**కిరణ్ ఆర్ అండ్ బి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ** విధులు నిర్వర్తిస్తున్న మా ప్రెసిడెంట్ ఆర్ వి రమణ పై కక్ష పూరితంగా దాడి చేయడం పిరికి పందల చర్య అని ఇది తన వ్యక్తిగత విషయం కాదని ప్రభుత్వ అధికారుల ఆజ్ఞలు పాటిస్తే దాడి చేసి గాయపరచడం చాలా బాధకరమని దాడి చేసిన జమీల సునీత మరియు మిగతా వారిపై నాన్ బెయిలబుల్ కేసులు కట్టి జైలుకు పంపించాలని లేదంటే మా అసోసియేషన్ తరపున మా ఉద్యోగులు అందరం ఉద్యమిస్తామని ఆయన తెలియచేశారు

## మహానందిలో అలంకారాలకు వేలాలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరిగే శ్రీదేవీ శరన్నవరాత్రి మహెూత్సవాల అలంకరణల కోసం వేలాలను నిర్వహించారు. గురువారం ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ అలంకారాలకు రూ. 2.50 లక్షలతో మణికంఠ ఏజన్సీ, పూల అలంకారాలను చేసేందు కోసం రూ. 8.30 లక్షలతో చిత్తూరుకు చెందిన జగన్ సీల్డ్ టెండర్ ద్వారా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, పర్యవేక్షకులు అంబటి శశిధరరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, నీలకంఠరాజు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## డా.బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం

### పంచాయతి రాజ్ శాఖ ఎస్.ఇ.కు, సోషల్ వెలేౌర్ డి.డి. కు డిటెయిల్డ్ ఎస్టిమేట్ నివేదికను అందజేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 11** ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి సర్వేనెంబర్లు 251/1, 251/3 లో గల విస్తీర?ం: 1.60 ఎకరముల భూమిని ప్రభుత్వం 2018 లో కేటాయించింది. అందులో భవన నిర్మాణాన్ని చేపట్టేందుకుగాను నిధులు కేటాయింపు విషయములో కమిటి సభ్యులు సంబంధిత అధికారులకు విన్నవించడంతో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ జీ.వో. ఎం.ఎస్. నెంబర్: 35 %ూఔ (దీబ౦% -1) డిపార్ట్ మెంట్ తేది:4-6-2013 డిపిఆర్ మేరకు ప్రణాళిక సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ను ఆదేశించడంతో పంచాయితీ శాఖ ఇంజనీరు జయన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి సభ్యులతో కలసి స్థలాన్ని పరిశీలించి, రూ.50 లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనల(డిటెయిల్డ్ ఎస్టిమేట్ ) ను సిద్ధం చేసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈఈ) ఆదోని వారికి పంపడం జరిగింది.ఈ.ఈ.ఆదోని వారు డిపిఆర్ రిపోర్టును కర్నూలు ఎస్.ఇ.కు సిఫారసు చేయడంతో ఆ కాపీలను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగలు గురువారం కర్నూలు నగరంలోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో సూపరిండెంటింగ్ ఇంజనీరు (ఎస్.ఇ) ఐ.వేణుగోపాల్ ని, సోషల్ వెలేౌర్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక ని కలిసి డీటెయిల్డ్ ఎస్టిమేట్ కాపీలను అందజేశారు. ఈ సందరరేగా కమిటి నేతలు ఎస్.ఇ ని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. భవన నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకొని, నిధులు మంజూరు చేసి దళితుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని అధికారులను కోరారు. సందరరేగా డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ అంబేద్కర్ భవన స్థలాన్ని 2018 లో ఆరు ఏళ్ళ సుదీరి పోరాట ఫలితంగా మా కమిటీ సాధించిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 13 న ఎమ్మిగనూరు పట్టణంలో కురి? కళ్యాణ మండపం నందు దళితుల సమ్మేళన సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విగ్రహం పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**పల్లె వెలుగు-కోసిగి.** భక్త కనకదాసు విగ్రహం పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కురువ సంఘం జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజక వర్గం మానేకుర్తి గ్రామం నందు బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కురుబ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనక దాస్ విగ్రహం పైన దాడి చేసి , ఒక చేయి విరగొట్టారనీ ఇలాంటి చర్యలను చేపట్టిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో పూజించే కనకదాసు విగ్రహం పై దాడి చేయడం హేయమైనా చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవోలు తీసుకొచ్చి విగ్రహాలపై దాడులు చేసిన వారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపక్షంలో కురువ సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాలను కలుపుకొని రాష్ట్రం మొత్తం ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## ప్రథమ చికిత్స పేరుతో విచ్చలవిడిగా వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు.

### ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన అవగాహన లేని చికిత్సలు – అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు.




**పల్లె వెలుగు నంద్యాల.** చిన్న అనారోగ్య సమస్య ఎదురైన వెంటనే మధ్యతరగతి ప్రజలు ముందుగా నమ్మే వైద్యులు ఆర్ఎంపీలే. కుటుంబ సభ్యులకు జ్వరం, జలుబు, తలనొప్పి వంటి సమస్యలు వస్తే ముందుగా వారి దగ్గరికి వెళ్లి చికిత్స తీసుకుంటారు. అయితే ఈ గుడ్డి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని, అర్హతలేని వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఘటనలు జిల్లాలో ఎక్కువవుతున్నాయి.బండి ఆత్మకూరు మండలం సంత జుటూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి జ్వరంతో ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా, అధిక మోతాదులో స్టెరాయిడ్ ఇంజక్షన్ ఇచ్చారని, అది వికటించి వాంతులు, విరోచనాలు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. బంధువులు వెంటనే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.“నాకు వచ్చిరాని వైద్యం చేసి నా ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేశారు. అలాంటి ఆర్ఎంపీలపై కఠిన చర్యలు తీసుకోవాలని” బాధితుడు శ్రీనివాసులు కోరారు.

**ఎమ్మార్పీఎస్ డిమాండ్:** ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పూల వెంకట సుబ్బన్న మాట్లాడుతూ, గతంలో కూడా అర్హత లేకుండా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టిన ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోలేదని అన్నారు. “మితిమీరిన వైద్యం చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఆర్ఎంపీలపై వైద్య శాఖ కఠినంగా వ్యవహరించాలి” అని డిమాండ్ చేశారు.

**స్టెరాయిడ్స్, యాంటీబయాటిక్స్ వినియోగంపై హెచ్చరిక:** స్పెషలైజేషన్ చేసి సరైన అర్హతలు కలిగిన వైద్యులు మాత్రమే ఇవ్వాల్సిన స్టెరాయిడ్స్ వంటి మందులను, జిల్లాలోని అనేక ఆర్ఎంపీలు ఎటువంటి అవగాహన లేకుండా రోగులకు ఇస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో తీవ్రమైన దుష్పరిణామాలు కలగవచ్చని హెచ్చరిస్తున్నారు.

**విచ్చలవిడిగా పెరుగుతున్న క్లినిక్లు, అనుబంధ మెడికల్ షాపులు:** నంద్యాల జిల్లాలో ఆర్ఎంపీల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పెరిగిపోతుండగా, కొందరు అర్హత లేని వైద్యులు ఇంజక్షన్ల నుండి చిన్నపాటి శస్త్ర చికిత్సల వరకు చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. వీటితో పాటు మెడికల్ షాపులు, ల్యాబ్‌లను నిర్వహిస్తూ కమిషన్ దందాలు నడుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కమిషన్ దందాలకు ఆసరాగా** కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు, పాథాలజీ ల్యాబ్‌లు ఆర్ఎంపీలతో కుమ్మక్కై, లేని వ్యాధులను చెప్పి పెద్దపాటి చికిత్సలకై రోగులను రెఫర్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో రోగిని రెఫర్ చేసినందుకు 40 శాతం నుండి 60 శాతం వరకు కమిషన్ ఇస్తున్నట్లు సమాచారం.

**తనిఖీలు శూన్యం:**మెడికల్ అండ్ హెల్త్ అధికారుల తనిఖీలు అత్యంత అరుదుగా జరుగుతుండగా, ఏదైనా అనర్థం జరిగినప్పుడే మాత్రమే చర్యలు తీసుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. రోజువారీగా విచ్చలవిడిగా వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై సమగ్రంగా తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**కఠిన చర్యలు అవసరం:** అర్హతలకు మించి యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వంటి మందులను ఇచ్చి ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే ఆర్ఎంపీలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు, నిపుణులు, సామాజిక సంస్థలు కోరుతున్నారు.

## వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు



**గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 11** గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి గూడూరు మండలంలో భారీ వర్షం పడింది. రహదారిలో పెంచికలపాడు గ్రామం వద్ద ఉన్న వంకరవారు ఒకసారిగా ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో గురువారం కర్నూల్ నుంచి ఎమ్మిగనూరుకు వస్తున్న ఆర్టిసి బస్సు వాగు మధ్యలోనీటి ఉధ ృతికి ఆగిపోయింది.ఇంజన్లోకి నీరు చేరడంతో వాహనంనిలిచిపోయి ప్రయాణికులు కంగారుపడ్డారు. అక్కడ ఉన్న స్థానికుల చొరవతో ఆర్టీసీ బస్సును బయటకు లాగారు స్కూల్ టైం కావడంతో స్కూలు పిల్లలు నిలిచిపోయారు.గమనించిన స్థానికులు ట్రాక్టర్లులో స్కూల్ పిల్లలను వాగు దాటువేసే చొరవ తీసుకుని స్కూల్ పిల్లలను స్కూలుకు పంపించారు.వాగులో వాహనాలు వెళ్లకుండా పోలీసు కాపలా ఉన్నారు. సుమారు నాలుగు గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా వాగు ఉధ ృతి తగ్గిన అనంతరం వాహనాలను అనుమతించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ కేర్ సెంటర్లు డెంగు వంటి వ్యాధులపై దృష్టి పెట్టండి

### మండల ఎంపీడీవోలుకి హెచ్చరిక

### గ్రామ సచివాలయంలో హెల్త్ సెంటర్ లకు ఇంటింటికి పోయి విజిట్ చేయండి

### ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



ఎక్కడైనా ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మరియు మూడు మండలాల ఎంపీడీవోలు, అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ వానాకాలం సీజన్‌లో పట్టణంలో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరించడంతో పాటు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని హెల్త్ కేర్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణ మరియు వ్యాధుల నియంత్రణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని అది వారఅది వారు అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బంగారమ్మ నందవరం ఎంపీడీవో పుల్లయ్య యు ఆర్ డి సందీప్ పాల్గొన్నారు

## వర్షంపు నీటమునిగిన గృహాలు



**గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 11** నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో గ ృహాలలో చేరిననీరు గూడూరు పట్టణంలో గురువారం కురిసిన భారీ వర్షాలకు గ ృహాలలో వర్షపు నీరు చేరాయి అయితే ఒకేసారి భారీ వర్షం కురవడంతో గూడూరు పట్టణం వర్షపు నీటితో జలమయం అయింది దీనికి తోడు నగర పంచాయతీ సిబ్బంది పట్టణంలోని చెత్త చదరము పడమర బీసీ కాలనీలో గల పెద్ద మురికి కాలువలు వేయడంతో మురికి కాలువలు నీరు పోకుండా నీరు కాలువపై ఎక్కి కాలనీలోకి ప్రవేశించాయి దీంతో మొత్తం కాలనీలోని గ ృహాలు నీట మునిగి జలమయం అయ్యాయి విషయం తెలుసుకున్న స్థానిక 19వ వార్డు కౌన్సిలర్ ఖలీల్ భాషా నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్ అస్లాం ద ృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన జెసిబి ద్వారా మురికి కాలువను శుభ్రం చేయించారు దీంతో కాలనీ ప్రజలు నగర పంచాయతీ వైస్ చైర్మన్ కు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా పట్టణంలోని ఎస్సీ కాలనీ తూర్పు బీసీ కాలనీ సింగని గేరి కొట్టాలు సంజీవయ్య నగర్ కాలనీలలో వర్షపునీరు చేరడంతో గ ృహాలన్నీ జలమయం అయ్యాయి ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి పట్టణంలోని చుట్టుపక్కల ఉన్న మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి చెత్తను ఊడిచివర్లో వేయాలని ప్రజలు కోరుతున్నారు

## రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ ఆర్చరీ క్రీడలకు కోట పాఠశాల విద్యార్థులు

పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట నందు పదవ తరగతి చదువుతున్న దేశావత్ దీపక్ నాయక్,కంభం సాయి చరణ్ లు గురువారం కర్నూలు నగరంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలో జరిగిన 69 వ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -17 బాలుర ఆర్చరీ సెలెక్షన్స్ లో చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య బాయి తెలిపారు. ఈ ఎంపికల ను ఉద్దేశించి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ మాట్లాడుతూ దీపక్ నాయక్ రికర్వ్ విభాగంలోనూ, సాయి చరణ్ కాంపౌండ్ విభాగంలోనూ ఎంపికయ్యారాని వీరు శ్రీకాకుళం లో జరుగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు.

## దువ్వూరు లో రాత్రి పూట పక్కకు తరలిపోతున్న యూరియా....



**దువ్వూరు సెప్టెంబర్ 11 పల్లె వెలుగు ప్రతినిధి** ఈ సమయం లో యూరియా ఎందుకు తరలిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తే మా ఇష్టం మేము ఎప్పుడు ఐన బయటకు బ్లాక్ లో అమ్ముకుంటాము అని రెచ్చి పోతున్న మహానందీశ్వర ట్రేడర్స్..మీరు ఎవరికీ చెప్పుకు%శీ%టా రో చెప్పుకోండి మాకడ అందరు అధికారులు పైసా వసూల్ తెలుసు...మా ఇష్టం అంటూ రెచ్చి పోతున్న వైనం.. చోద్యం చూస్తున్న అధికారులు

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో.. వ్యక్తికి తీవ్ర గాయాలు.





**మహానంది ,పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని ఆక్వా వాటర్ ప్లాంట్ సమీపంలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి మోరిల వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని ఆటో ఢీకొన్న ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ప్రయాణికుల వివరాల మేరకు. సిరివెళ్ల మండలానికి చెందిన మహబూబ్ బాషా గాజులపల్లి నుంచి గంగవరం గ్రామానికి వెళ్తుండగా గుర్తుతెలియని ఆటో ఢీకొని ఆపకుండా వెళ్లిపోయిందన్నారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పూర్తిగా దెబ్బతినగా, అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ప్రయాణికులు గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై విచారణ చేపడుతున్నామని మహానంది ఎస్ఐఎన్ .రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సిరివెళ్ల మండలానికి చెందిన మహబూబ్ బాషా గంగవరంలో వివాహం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారని తెలిపారు.

# స్వతంత్ర సమరయోధులు బహుజనులహక్కుల పరిరక్షకుడు మాజీ భారత్ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కాంస్య

## విగ్రహం ఏర్పాటు అంబేద్కర్ భవన నిర్మాణం ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు బహుజనుల ఆశాజ్యోతి శాసనసభ్యులు డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి తోనే సాధ్యం, తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 11** ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మాట్లాడుతూ... దళిత ప్రజల స్వేచ్ఛ సమానత్వం హక్కులు రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.. 27 దళిత సంక్షేమ పథకాల ప్రదాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ కులాలలో 59 కులాల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ఏబిసిడి వర్గీకరణ చేసి దళితుల అభివృద్ధి సంక్షేమనే ఆకాంక్షించినటువంటి నేత బాబు అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ ఆలోచన విధానంతో అట్టడుగు వర్గాల దళిత శ్రేయస్సు తన ధ్యేయంగా భావించి ఎస్సీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత డాక్టర్ బి వి.జయా నాగేశ్వర్ రెడ్డి దే. బాబు జాగ్ జీవన్ రామ్ కాంస్య విగ్రహం మరియు అంబేద్కర భవన నిర్మాణ స్థలం రావడానికి ముఖ్యులు డాక్టర్ బి వి.జయ నాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే బి వి.జయ నాగేశ్వర్ రెడ్డి ని ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం మరియు అంబేద్కర్ భవన స్థల నిర్మాణం చేపట్టి దళితుల ఆకాంక్ష అయిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు దావీదు, ఎమ్మిగనూరు టౌన్ దళిత నాయకులు పందికోన ఈరన్న, నందవరం మండలం నాయకులు ప్రకాష్, గుడికళ్ ఎమ్మిగనూరు మండల దళిత నాయకులు దేవదాసు, హలహర్వి ఏసుదాసు ,శాలెం, అంబేద్కర్ ,మారెప్ప, మణి, మల్లెల ఆశ్రాడే రాజు దళిత నాయకులు అందరు కలిసి ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులకు బి వి.జయ నాగేశ్వర్రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత నాయకులు వీరందరూ మాట్లాడుతూ. అంబేద్కర్ భవనం నిర్మాణం మరియు బాబు జగ్జీవన్ రామ్



కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు ఒక్క బీవీ తోనే. దళితుల ఆకాంక్షను తీర్చి ఎమ్మిగనూరు నియోజకవర్గ చరిత్రలో దళిత ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకోబోతున్నారు. కాబట్టి ప్రతిపక్షాలు అంబేద్కర్ స్థల విషయంలో ఎన్ని కుట్రలు చేసినా చివరకు నేనే మార్గము జీవము సత్యము అన్నట్లు . బివి దగ్గరకు రావలసిందే.. బీవీ తోనే అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మరియు భారత ఉపప్రధాని కాంస్య విగ్రహం బివి తోనే సుసాధ్యం. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యువరాజ్, చిన్న పోతప్ప, సింగినేటి నరసన్న . పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగింది

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత



**రంగారెడ్డి (పల్లె వెలుగు ప్రతినిధి): శంషాబాద్, సెప్టెంబర్ 11:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందని చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా అమృత పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శంషాబాద్ మండలం నుండి ఐదుగురు ఎంపిక అయ్యారు. అందులో నుండి చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేయు అమృత ఎస్ జి టీ టీచరు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అమృత మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థుల తీర్చి దిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సమాజంలో విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# భూబకాసురుల ను పుట్టించేది అవినీతి అధికారులే..!



## – కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమి హాం ఫట్.! – అక్రమంగా బోరు, ట్రాన్సార్మర్ బిగింపు –ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఉక్కు పాదం మోపాలి

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 11: (పల్లె వెలుగు ప్రతినిధి )** మండలంలోని రంగసముద్రం పంచాయితీ, నర్సింగపల్లి గ్రామం సర్వే నెంబర్ 622 లో కోట్ల రూపాయలు విలువ చేసే 34 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఇండ్ల పెద్ద సుబ్బారెడ్డి (ఐపి సుబ్బారెడ్డి) అనే వ్యక్తి కబ్జా చేయడం జరిగింది. ఈప్రభుత్వ భూమి, కడప నుంచి అమరావతికి వెళ్లే ప్రధాన జాతీయ రహదారి ప్రక్కనే పోరుమామిళ్ల తహసీల్దార్ కార్యాలయానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ లు నిత్యం ఈ దారిలో తిరుగుతూనే వుంటారు. ప్రభుత్వ స్థలమని, కబ్జాకు గురైందని తెలిసినా అటువైపు తలతిప్పి చూడరు. ఎందుకంటే చెడు చూడకు, వినకు, మాట్లాడకు అని బాల్యంలో నేర్చుకొని వుంటారు కదా!అది నూటికి నూరు శాతం పాటిస్తున్నారు కాబోలు. నన్నెవడు అడుగుతాడు, ఎవరేమి చేస్తారు అన్న ధీమాతో సుబ్బారెడ్డి గోడలు లేపాడు, ఇంకా మిగిలి వున్న స్థలంలో పిల్లర్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నాడు. అక్రమంగా బోరు వేశాడు, కరెంట్ ట్రాన్సారేం బిగించుకున్నాడు, డబ్బులు పెట్టి కొని రిజిస్టర్ చేయించుకున్నట్లు చుట్టూ అందంగా పెన్సింగ్ కూడా ఏర్పాటు చేసుకున్నాడు. కాలుమీద కాలు వేసుకొని కూర్చుని నిర్మాణాలు పర్యవేక్షిస్తుంటాడుఈ భూబకాసురుడు. విలేకరులు వెళ్లి ప్రశ్నిస్తే మండలమంతా వందల, వందల ఎకరాలు దొబ్బేస్తున్నారు వాళ్ళను వదిలేసి నా దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నారా..! మీతో ఏమవుతుంది, మీఇష్టం వచ్చినట్లు, మీ చేతనైంది చేసుకోపోండి అని ఐపి సుబ్బారెడ్డి విర్రవీగడం జరిగింది. ఇంత జరుగుతున్నా రెవిన్యూ వాళ్ల కళ్లు మాత్రం అక్కడకుపోక పోవడం దురదృష్టకరం, ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. రెండు నెలల క్రితం ప్రభుత్వ స్థలం కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారు అని ప్రజలు సమాచారం ఇస్తే ఆర్ఐ నామకేవాస్తే వచ్చి వెళ్లాడని, మళ్ళీ ఈ ప్రాంతంలో కనపడలేదని చెబుతున్నారు. ఇదీ రెవెన్యూ అధికారుల నిర్వాకం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్కా సమాచారంతో రెండు రోజుల క్రితం విలేఖరులు కూడా పిర్యాదు చేస్తే పాత పద్దతిలోని వారి అలవాటు ప్రకారం



అటుపోయి ఇటు వచ్చారు. ప్రభుత్వ స్థలం కబ్జా అయింది, నిర్మాణాలు చేపడుతున్నారు అని ఎవరయినా పిర్యాదులు చేస్తే మొక్కుబడిగా అటు వెళ్లి ఇటు వస్తున్నారు తప్ప కేసులు పెట్టరు, స్థలాల్లో బోర్డులు పెట్టరు, ఎలాంటి చర్యలు తీసుకోరు. ఏందిసార్ అటుపోయి ఇటు వచ్చారు అని ఆర్ఐ సుధాకర్ రెడ్డిని అడుగగా... అక్కడ అతనిది కూడా కొంత స్థలం వుంది, సర్వేయర్ ను పంపించి కొలతలు వేసి బోర్డు పెడతాంలే అంటున్నారు తప్ప క్రిమినల్ చర్యలు తీసుకుంటాం, ప్రభుత్వ భూముల్ని కాపాడతాం అని మాత్రం చెప్పడంలేదు. భూబకాసురులను పుట్టించేది, పోషించేది అవినీతి రెవిన్యూ అధికారులే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు ఎవరు కబ్జా చేసినా వెంటనే స్వాధీనం చేసుకొని క్రిమినల్ చర్యలు చేపట్టాలని, అవినీతి అధికారులపై కూడా ఉక్కు పాదం మోపాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 11, పల్లె వెలుగు** 2027 సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చెన్నూరు మండల కేంద్రంలోని గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష?, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.,... ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పాఠశాలల అభివృద్ధి పనులు, అమృత్ 2.0 పథకం పనులు, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు.



మధ్యాహ్న భోజన తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించడం జరుగుతుందని, వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో రాయడం, చదవడం, మాట్లాడడం నేర్పించాలని, వీటితో పాటు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో ప్రత్యేక బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టిచర్ కార్యక్రమం విద్యా సంవత్సరంలో ఒక ముఖ్య ఘట్టం.







## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 11, పల్లె వెలుగు** విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఒక ముఖ్య ఘట్టమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమానికి ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ జి.దిలీప్ కుమార్ తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... విద్యా సంవత్సరంలో ఇన్వెస్టిచర్ కార్యక్రమ నిర్వహణ ఒక ముఖ్య ఘట్టమని తెలిపారు. నాయకత్వం ఒక బాధ్యత గల అధికారమని, నిజాయితీ, పట్టుదల, సేవా దృక్పథం ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయగలరని తెలిపారు. నాయకత్వం అనేది అధికారం కోసం కాదని, సేవ కోసం అని, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలలో రాణిస్తూ, సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన పెంచుకోవాలని, మానవ విలువలను కాపాడాలని తెలిపారు. సరైన నిర?యం తీసుకోవడంలో సామాన్యుడికి, నాయకుడికి భేదాలు ఉంటాయని, పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలు మాట్లాడగలుగుతారని, డైవర్సిటి వల్ల ఇన్నోవేషన్, నాలెడ్జ్ పెంపొందుతాయని తెలిపారు. మంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్, అర్హత వల్ల నేర్చుకోవడం సులభమని తెలిపారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని, నిర?యం తీసుకోవడంలో నాణ్యత పాటిస్తే పరిస్థితులు మారతాయని, సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు పాఠశాల స్థాయిలోనే నేర్చుకోవాలని, అందుబాటులో ఉన్న వనరులతోనే ఎక్కువ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఇంటర్ తర్వాత ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ప్రతి దానిలో నిర?యం తీసుకోవడమే ప్రాధాన్యమని తెలిపారు. మంచి నిర?యంతో జరిగే మార్పులతో జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుండి నడిపే అవకాశం ఉంటుందని తెలిపారు.పాఠశాల ఎన్నికల ద్వారా ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ఇతర విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. యువ నాయకులను అభినందిస్తూ క్రమశిక్షణ, నైతికత, సేవాభావం, నాయకత్వం వంటి విలువలను పాటిస్తూ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఇన్వెస్టిచర్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ప్రజాస్వామిక భావనలు, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని అన్నారు.అంతకు ముందు పాఠశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలుదారులకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేము.

## మున్సిపల్ కమిషనర్, ములుగు పురపాలక సంఘం



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11 (పల్లె వెలుగు )** ములుగు పురపాలక పరిధిలో అనధికారికంగా లే%--%అవుట్లు వేసి ప్రజలకు ప్లాట్లు విక్రయిస్తున్న ఘటనలు పురపాలక సంస్థ దృష్టికి వచ్చాయి. ఈ విధమైన లే%--%అవుట్లు పూర్తిగా అక్రమమైనవి.ఇలాంటి అనధికారిక లే%--%అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవన అనుమతులు, నీరు, డ్రైనేజీ, విద్యుత్ మరియు ఇతర మున్సిపల్ సేవలు ఇవ్వబడవు.ప్రజలు మోసపోవకుండా ఉండేందుకు, ఎవరైనా ప్లాటు కొనుగోలు చేయడానికి ముందు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంలో ఆ లే%--%అవుట్‌కు అప్రూవల్ ఉన్నదో లేదో ధృవీకరించుకోవాలి అనివారు అన్నారు.అక్రమ లే%--%అవుట్లను ప్రమోట్ చేస్తున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఈ విషయమై ప్రజలు జాగ్రత్తగా ఉండి మున్సిపల్ సంఘం కు సహకరించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటన లో తెలిపారు

# 13న జాతీయ లోక్ అదాలత్-కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది. రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే.. : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 11, పల్లె వెలుగు** రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 13వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.



# పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలి.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 11, పల్లె వెలుగు** జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి, పోలీసుశాఖ అధికారి, సి.సి.ఐ. ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని తెలిపారు. 2025-26 సంవత్సరానికి గాను పత్తి పంట కనీస మద్దతు ధరకు క్వింటాల్కు 8 వేల 110 రూపాయలుగా నిర?యించడం జరిగిందని, గతంలో పోలిస్తే క్వింటాల్కు 589 రూపాయలు పెంచడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ నివేదిక ప్రకారం 2025-26లో జిల్లాలో 1 లక్షా 61 వేల 193 ఎకరాలలో పత్తి పంట సాగు చేయడం జరిగిందని, 13 లక్షల 33 వేల 811 క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి అంచనా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సి.సి.ఐ. ద్వారా 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రోజులో 20 వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి కొనుగోలు, బిల్లుల చెల్లింపులకు ఆధార్ కార్డు ఐరిస్, వేలిముద్రలతో అనుసంధానం జరిగి ఉండాలని, సి.సి.ఐ. ద్వారా పట్టాదారులు, కౌలుదారులు, నాన్-డియస్ రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, సి.సి.ఐ. శాఖల అధికారులు, రైతుల తరుపున ఒక ప్రతినిధితో లోకల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీ సభ్యులు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత పరిశీలన, రైతు సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పత్తి రవాణా సమయంలో వాహనాలను అడ్డుకునే అనధికారులు, దళారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని పి.డి. యాక్టు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో వే-బ్రిడ్జ్ వద్ద బరువులో ఎలాంటి తేడాలు లేకుండా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్ని నిరోధక ఏర్పాట్లను పరిశీలించి నివేదిక అందించాలని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో రైతుల ఫిర్యాదులు, సందేహాల కొరకు వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో తేమ శాతం పరిశీలన రిజిస్టర్లు నిర్వహించాలని, మార్కెటింగ్ శాఖకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అదనపు సిబ్బందిని అందించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సాదాసీదాగా మండలసర్వసభ్య సమావేశం.



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 11(పల్లె వెలుగు** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయా శాఖలకు చెందిన పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం సమావేశాన్ని ప్రారంభించిన అనంతరం ఆయా శాఖలకు చెందిన పలువురు అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీడీవో సుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రామాలలో వర్షా కాలం పరిస్థితులను అనుసరించి పారిశుద్యం, త్రాగునీటిపైన అలాగే మధ్యాహ్న భోజనం పై అధికారులు ప్రజలకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ, పి ఆర్ ఏ ఈ కమాల్ సాహెబ్, ఎంఈఓ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, పశువైద్యాధికారి మనో రంజన్ ప్రతాప్, విద్యుత్ రాజశేఖర్,జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, ఉపాధి ఏపీవో గౌరీ భాయ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పార్కులో వాకర్స్ కి అన్ని వసతులు కల్పించండి. కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 10 పల్లె వెలుగు** పద్మావతి పార్కులో వాకర్స్ కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాలకు మరమ్మత్తులు చేయించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం పద్మావతి పార్కు, పక్కనే ఉన్న మస్టర్ గదిని కార్పొరేటర్ షాలిని,అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. పార్కు పక్కన ఫుట్ పాత్ పైన ఉన్న షాపులు తొలగించాలని, మస్టర్ గది పక్కన ఉన్న మరుగుదొడ్లలో కుళాయిలు బాగు చేయించాలని, వాకింగ్ ట్రాక్ బాగు చేయించాలని టీడీపీ నాయకులు శ్రీధర్ వర్మ, వాకర్స్ కమిషనర్ ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పద్మావతి పార్కుకు వచ్చే వారి కొరకు వాకింగ్ ట్రాక్ బాగు చేసి, జిమ్ పరికరాల మరమ్మత్తులు చేయించాలని అన్నారు. పార్కులో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటి సుందరంగా తీర్చి దిద్దాలని అధికారులకు సూచించారు. అలాగే మరుగుదొడ్ల లో నీటి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఫుట్ పాత్ లపై ఉన్న దుకాణాలు తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మహేష్, శిల్ప, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష? రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# అన్నదాతను నిండా ముంచి... నేడు నీతులా?

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**మంగళగిరి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 11పల్లె వెలుగు** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిపై వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019-24 మధ్య ఐదేళ్ల పాలనలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ఈ దుస్థితిని ప్రజలు అనుభవించారని వ్యాఖ్యానించారు. జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇవ్వమని అడుగుతున్నారని, కానీ ఆ హోదా తాము ఇచ్చేది కాదని, అది ప్రజలు ఇచ్చేదని స్పష్టం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్లు కోల్పోయిన తర్వాత జగన్ పిచ్చి మరింత ముదిరిందని, అందుకే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వారంలో ఒకరోజు వచ్చి పూర్తిగా అబద్ధాలు చెప్పి, మళ్లీ బెంగళూరు వెళ్లిపోతున్నారని, 16 నెలలుగా ఇదే కొనసాగుతోందని అన్నారు. ఈ అబద్ధాలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తరపున వాస్తవాలను తెలియజేస్తున్నామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి నిన్న మీడియా సమావేశంలో వైద్య కళాశాలలు, రైతుల సమస్యలపై మాట్లాడారని అయితే ఈ రెండింటిపైనా ఆయనకు కనీస అవగాహన లేదని మండిపడ్డారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, ఆయన పాలనలో ఎవరైనా బయటికి వచ్చి మాట్లాడే అవకాశం ఇచ్చారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్క రైతు కూడా రోడ్లమీదికి రాలేదని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని, ఇది విడ్డూరంగా ఉందని అన్నారు. యూరియా సమస్యపై జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాలని నిర?యించిన తర్వాత రైతులు ఆందోళన చెందారని దీనికి తోడు కొన్ని ఫేక్ మీడియా ఛానెళ్లు, పత్రికలు యూరియా దొరకడం లేదని దుష్ప్రచారం చేశాయని అన్నారు. అలాగే కొన్ని జిల్లాల్లో అకాల వర్షాల వల్ల, మరికొన్ని జిల్లాల్లో ముందుగా వర్షాలు రావడంతో యూరియాకు డిమాండ్ పెరిగిందని, దీనివల్లే ఒకటి రెండు వారాలు సమస్య ఏర్పడిందని వివరించారు. ఈ సమస్యను భూతద్దంలో చూపించి రైతులు అల్లాడిపోతున్నారని జగన్ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ సాక్షి పత్రికలో ప్రచురించిన తప్పుడు ఫోటోలు, వీడియోలు చూపిస్తూ రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ప్రయత్నాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం ముందు జాగ్రత్తగా 7.19 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసిందని తెలిపారు. ఇప్పటివరకు 6.41 లక్షల మెట్రిక్ టన్నులు రైతులకు సరఫరా చేశామని ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని చెప్పారు. సెప్టెంబర్ 22 నాటికి మరో 55,115 మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి వస్తున్నాయని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి బతుకే అవినీతి, నీ పార్టీ అవినీతి అంటూ విమర్శలు గుప్పించారు. యూరియాలో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, రైతులకు ఇచ్చే దానిపై ఎవరైనా అవినీతి చేస్తారా అని ప్రశ్నించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70% యూరియా మార్క్‌ఫెడ్ ద్వారా, 30% ప్రైవేటు డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్నామని, ఎక్కడా అధిక ధరలు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, అయినప్పటికీ తమ ప్రభుత్వం వాటిని అధిగమించడానికి కృషి చేస్తోందని వివరించారు. మిర్చి, కొబ్బరి, నల్లబార్లీ, టమోటా, ఉల్లి వంటి పంటలకు ధరలు తగ్గినప్పుడు తమ ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మామిడి ధర తగ్గితే ఒక్క మామిడి కాయైనా కొన్నావా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఉల్లి ధరలు పడిపోయినప్పుడు కనీసం సమీక్ష కూడా చేయని జగన్, నిత్యం ప్రజల గురించి, రైతుల గురించి పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించడం దౌరాగ్యమని అన్నారు. జగన్ మెడికల్ కాలేజీలకు పునాదులు వేసి వెళ్లారని, కానీ వాటి నిర్మాణాలు పూర్తి చేయలేదని విమర్శించారు. ఇప్పుడు తాము పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌లో వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తే అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని జగన్ బెదిరిస్తున్నారని అన్నారు. పీపీపీ మోడల్‌లో 50% సీట్లు ప్రభుత్వానికి ఉంటాయని, అయినా జగన్‌కు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. అలాగే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని రక్షించడానికి యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న కృషిని అచ్చెన్నాయుడు అభినందించారు. సూపర్ సిక్స్ సభకు ముఖ్య అతిథిగా వెళ్లాల్సిన లోకేష్, తెలుగువారిని రక్షించడమే తన బాధ్యతగా భావించి ఇక్కడే ఉండి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ఇదే నిజమైన నాయకత్వమని, కేవలం అధికారం ఉంటేనే పనిచేస్తాననే ఆలోచన సరైంది కాదని జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్‌లో వరదల సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మానవతా దృక్పథంతో వ్యవహరించిన తీరును ప్రశంసించారు. ఆ సమయంలో చంద్రబాబు గారు తమ చేతిలో ఒక్క పైసా కూడా లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఉత్తరాఖండ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారిని రక్షించాలని దృఢ సంకల్పం తీసుకున్నారని తెలిపారు. పది మందితో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి వారిని ఉత్తరాఖండ్‌కు పంపి, అక్కడ చిక్కుకున్న తెలుగువారిని సొంత డబ్బులతో విమానాల్లో సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇది నాయకత్వానికి అసలైన నిదర్శనం అని కేవలం అధికారం ఉన్నప్పుడే కాకుండా, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే నిజమైన నాయకుడి లక్షణమని అన్నారు. గత ఎన్నికల్లో 11 ఎమ్మెల్యేలు మాత్రమే గెలిచి ప్రజలు ఇచ్చిన తీర్పును జగన్ గౌరవించకుండా, ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని అసెంబ్లీకి రానని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సెప్టెంబర్ 18 నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని, జగన్ వచ్చే ప్రతి మాటకు తాను సమాధానం ఇస్తానని సవాల్ విసిరారు. రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

## శ్రీ మద్దులేటీ స్వామి ఆలయం చుట్టున్న కొండచరియ విరిగి పడుట.



**బేతంచెర్ల సెప్టెంబర్ 11 ( పల్లె వెలుగు .** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలో వెలసి ఉన్న ప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటి నరసింహ స్వామివారి దేవస్థానం నందు తేది.10-09-2025 న కురిసిన వర్షానికి దేవాలయం వెనుక భాగాన ఉన్న కొండ చరియలు విరిగిపడ్డాయి, ఆ సమయంలో భక్తులెవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పుడప్పుడు చిన్నపాటి వర్షాలకే కొండ చరియలు విరిగిపడుతుండడంతో దేవాలయానికి ఆనుకుని ఉన్న కొండను తొలగించాలని భక్తులు కోరుతున్నారు.భక్తుల క్షేమము కోరి దేవాలయం చుట్టూ ఉన్న కొండను కొంత భాగం తొలగించుటకు, ఉప కమిషనర్ %డ% దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు చొరవ చూపాలని, దేవాలయ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి, యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

## మరణించిన జనసేన పార్టీ సభ్యునికి బీమా సొమ్ము



**బనగానపల్లె సెప్టెంబర్ 11 పల్లె వెలుగు** ఇటీవల ప్రమాదంలో మరణించిన జనసేన పార్టీ సభ్యుడు మేడిగ దానియేలుకు పార్టీ కార్యాలయం నుండి అందిన ప్రమాద భీమా సొమ్ము రూ. 5 లక్షల చెక్కును గురువారం జనసేన పార్టీ బనగానపల్లె నియెజకవర్గం పి వో సీ పత్తి సురేష్ మండల జనసేన పార్టీ నాయకులు దానియేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వంతో కూడిన ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం వలన పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికీ ప్రమాద భీమా అందుతుందన్నారు. ఈ మధ్య సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన మేడిగ డేనియల్ ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. ఈ పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం మంగళగిరి పార్టీ ఆఫీస్ నుండి ప్రమాద బీమా చెక్ ను అధికారులు పంపారు. ప్రమాద బీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ వేణు, క్రియా వాలంటీర్ మహబూబ్ జనసేన పార్టీ నాయకులు భాస్కర్,గుర్రప్ప,షేక్షావలి రాజు కులాయప్ప ఇమామ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.. విష జ్వరాలు ప్రబలకుండా చూడాలి.. సిపిఐ-

**పాములపాడు సెప్టెంబర్ 11** పాములపాడు మండలంలో విష జ్వరాల బారిన పడి ప్రజలు అనారోగ్యాలకు గురై ప్రభుత్వ వైద్యాశాలలో అనేక మంది చికిత్స తీసుకుంటున్నారని, వైద్య కేంద్రాన్ని డిఎంహెచ్వో ఎందుకు ఇంతవరకు పర్యవేక్షించలేదని,తక్షణమే వైద్యశాఖ అధికారులు ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి అనుమతులు లేకున్నా ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాప్లు, ల్యాబ్ లు నిర్వహిస్తూన్న ప్రైవేటు హాస్పిటల్స్ పై డిఎంహెచ్ఓ తక్షణమే చర్యలు తీసుకోవాలని, గతంలోనే మండలంలో కలుషితనీరుతో అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయారని అధికారులు మరొకసారి అలాంటి తప్పిదాలు లేకుండా చూడాలని పంచాయతీ అధికారులు కార్యాలయాలను వీడి గ్రామాల్లో పర్యటించాలని పరిశుద్ధ లోపం లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు మండల కార్యదర్శి సుధాకర్ లు ఒక ప్రకటనలో కోరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాములపాడు మండలం లోని చాలా గ్రామాల్లో పరిశుద్యం క్లోరినేషన్ లేకపోవడంతో రోడ్లు బురద మయంతో దోమల బారిన పడి టైఫాయిడ్ డెంగ్యూ,మలేరియా తదితర విష జ్వరాల బారిన పడి వైద్యశాలలో వందల మంది చికిత్స తీసుకుంటున్నారని తక్షణమే వైద్యశాఖ అధికారులు ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల అవస్థలను ఆసరాగా తీసుకున్న ఆర్ఎంపీ డాక్టర్లు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, రక్త సంబంధిత ల్యాబ్ లు,మెడికల్ షాప్ లు సొంతంగా ఏర్పాటు చేసుకొని అధిక రుసుము లు తీసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని వారన్నారు. మండల అభివృద్ధి అధికారితో పాటు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని రోడ్లు బుధమయంతో ఉన్నాయని నీరు కలుషితంమయే ప్రమాదముందని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో విఫలం చెందుతున్నారని వారు విమర్శించారు. పర్యటన చేసి అధికారుల ను అప్రమత్తం చేయాలని, అనుమతులు లేకుండా చికిత్స చేస్తున్న హాస్పిటల్ ల పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏదైనా జరుగుతే అధికారులే బాధ్యత వహించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## శ్రీ వాసవి జూనియర్ కళాశాలలో యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే వేడుకలు

**చాగలమర్రి , న్యూస్** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే సందర్భంగా వాసవి జూనియర్ కళాశాలకి రామకృష? మిషన్ సెక్రటరీ స్వామి అనుపమనంద జి మహారాజ్ , విశ్రాంత హిందీ లెక్చరర్ శివరామి రెడ్డి , యోగివేమన యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ రామసుబ్బారెడ్డి యూనివర్సల్ బ్రదర్ హుడ్ సందర్భంగా వివేకానంద అమెరికాలోని చికాగోలో ఇచ్చిన ప్రసంగం గురించి వివరించారు. విద్యార్థులకు నైతిక విలువలు మరియు జ్ఞాన శముపార్జన మరియు విద్య గురించి విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల కరెస్పాండంట్ ఆర్ వి రమణగుప్త , డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ బడిగేంచల రఘురామ్ , పుల్లారెడ్డి , రామశేషయ్య , శ్రీ వాసవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఓబులేసు, వైస్ ప్రిన్సిపాల్ వై. శివరామిరెడ్డి, విశ్రాంత లెక్చరర్ రామకృష? భగవాన్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ పెను భూతం నివారణకు వినూత్న ప్రచారం చేస్తున్న శివ తిప్పర్తి

**మహానంది సెప్టెంబర్ 11 పల్లె వెలుగు ):-** భద్రాద్రి జిల్లా జూలూరుపాడు గ్రామంలోని పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న శివ తిప్పర్తి ప్లాస్టిక్ భూతంపై సమరానికి దిగాడు.అందులో భాగంగా రెండు రాష్ట్రాల పరిధిలో ప్రముఖ ప్రాంతాల్లో తిరుగుతూ వినూత్న రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ మేరకు ఆయన గురువారం మహానందికి వచ్చాడు.ప్లాస్టిక్ పెను భూతం, ప్లాస్టిక్ నిషేధిస్తేనే ఆరోగ్యం అంటూ చొక్కా,ప్యాంట్ పై అక్షరాలతో ప్రచారం కల్పించడం ఆకట్టుకుంది. పలువురు అభినందిస్తున్నారు.



పల్లె వెలుగు

శుక్రవారం 12-09 -2025

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి.

### సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి



నందికొట్కూరు సెప్టెంబర్ 11( పల్లె వెలుగు ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఏ శోభ రాణి అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోనే స్థానిక కోర్ట్ ఆవరణలో పోలీస్ శాఖ అధికారులతో మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సీనియర్ సివిల్ జడ్జి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కక్షిదారులకు అవగాహన కల్పించి లోక్ అదాలత్ ద్వారా అప్పీలు లేని తీర్పును పొందవచ్చు అన్న విషయాన్ని వివరించాలన్నారు. న్యాయవాదులు మరియు పోలీసు అధికారులు సహకారం సమన్వయంతో జాతీయ లోక్అదాలత్ విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ మాట్లాడుతూ రాజకీయ అర్హమైన సివిల్ మరియు క్రిమినల్ తగాదాలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శరభయ్య, న్యాయవాదులు, సిఐలు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సైలు మరి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ను కలిసిన నూతన గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 11 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతనంగా ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన జి రాజశేఖర్ రెడ్డి గురువారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను తమ నివాసం కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి, పుష్పగుచ్చాలు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డిని అభినందించారు . కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## భ్రామరీ పుష్పవనంలో బిల్వంమొక్కలు నాటేకార్యక్రమం





శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 11(పల్లె వెలుగు) పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల విస్తృతంగా మొక్కలు నాటడం జరుగుతోందని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు. క్షేత్రంలో మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు మొత్తం మొక్కలలో 30 శాతం దేవతా మొక్కలను నాటడం జరుగుతోందన్నారు.ఇందులో భాగంగా ఈ రోజు (11.09.2025) భ్రామరీ పుష్పవనంలో బిల్వమొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటికే భ్రామరీ పుష్పవనంలో మహాబిల్వం మొక్కలు పెంచబడుతున్నాయన్నారు. ప్రస్తుతం 2000 బిల్వం మొక్కలను నాటడం జరుగుతోందన్నారు. ఈ 2000 బిల్వం మొక్కలను విరాళంగా అందజేసిన శ్రీ ఎన్. ఆదికేశవులురెడ్డి, చైర్మెన్, ఎన్.డి.ఆర్ గ్రూప్, నెల్లూరు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 5000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇప్పటికే పలుచోట్ల సుమారు 3000 మొక్కలు నాటడం జరిగిందన్నారు.పలుచోట్ల దేవతా వృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, ఉద్యానవనాలలో పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతున్నాయన్నారు.అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయన్నారు. వలయరహదారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోందన్నారు.ఈ సందర్భంగా నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నరు. ఆరుబయలు ప్రదేశాలు, రహదారికిరువైపులా నాటబడుతున్న మొక్కలకు తప్పనిసరిగా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు.తరువాత ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న దాత శ్రీ ఆదికేశవులురెడ్డి మాట్లాడుతూ స్వామివారి నిత్యకైంకర్యానికి వినియోగించుకునేందుకు వీలుగా మొత్తం 2000 బిల్వం మొక్కలను దేవస్థానానికి విరాళంగా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమములో ఉద్యానవన అధికారి ఎస్. లోకేష్, ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం రూరల్ సీఐ లిప్రశాంత్ కుమార్,ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్లికు తప్పిన పెను ప్రమాదం.



అమలాపురంచీఫ్ బ్యూరో :సెప్టెంబర్ 11పల్లె వెలుగు అనంతపురం సీఎం చంద్రబాబు నాయుడు మీటింగ్ నిమిత్తం డ్యూటీకి వెళ్లి తిరిగి వస్తున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్ , ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్ , అల్లవరం హెూంగార్డ్ జగదీష్, రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్ డ్రైవర్ ప్రశాంత్ కుమార్ ప్రయాణిస్తున్న కారును నెల్లూరు జిల్లా దుత్తలూరు దగ్గర ఎదురుగా వస్తున్న %ూా39 ఎణ%5746 నెంబర్ గల ఐసర్ వాహనం సిఐ మరియు సిబ్బంది ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టడంతో జరిగిన పెను ప్రమాదం. ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడిన సీఐ ప్రశాంత్ కుమార్, ఉప్పలగుప్తం ఎస్ఐ రాజేష్ , సిబ్బంది .ప్రమాదంలో నుజ్జు నూర్జైన కారు...

## దువ్వూరు లో రాత్రి పూట పక్కకు తరలిపోతున్న యూరియా....



దువ్వూరు సెప్టెంబర్ 11 పల్లె వెలుగు ప్రతినిధి ఈ సమయం లో యూరియా ఎందుకు తరలిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తే మా ఇష్టం మేము ఎప్పుడు ఐన బయటకు బ్లాక్ లో అమ్ముకుంటాము అని రెచ్చి పోతున్న మహానందీశ్వర ట్రేడర్స్..మీరు ఎవరికీ చెప్పుకు%శీ%టా రో చెప్పుకోండి మాకడ అందరు అధికారులు పైసా వసూల్ తెలుసు...మా ఇష్టం అంటూ రెచ్చి పోతున్న వైనం..చోద్యం చూస్తున్న అధికారులు

## దళారులకు అడ్డగా మారిన బ్యాంకులు.



కేసముద్రం, సెప్టెంబర్ 11 పల్లె వెలుగు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్న బ్యాంకులు దళారులకు అడ్డగా మారాయని సిపిఐ నాయకులు మంద భాస్కర్ ఆరోపించారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు పంట పండించేందుకు డబ్బులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని దళారులు మీ ఇబ్బందులను మేమే తీరుస్తామంటూ మాయమాటలు చెపుతూ బ్యాంకు సిబ్బందితో కుమ్మక్కైన దళారులు రైతులను మోసం చేస్తూ వాళ్ళ దగ్గర కమిషన్ పేరుతో వేల రూపాయలు కాజేస్తున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న దగ్గర వేల రూపాయలు కాజేస్తున్నా, బ్యాంక్ సిబ్బంది, దళారులు ఇంత దారుణానికి పాల్పడుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం చోధ్యంగా ఉందన్నారు. ఈ అన్యాయాన్ని అరికట్టే వారు లేరా అని రైతులు లబో దిబో అని మొత్తుకుంటన్నారని భాస్కర్ తెలిపారు. దళారుల ఆగడాలను అరికట్టి సంబంధిత బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ ప్రమాదాలు, భద్రతపై అవగాహన.



కేసముద్రం, సెప్టెంబర్ 11(పల్లె వెలుగు గురువారం కేసముద్రం సెక్షన్లోని బేరువాడ గ్రామంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం.ఐలయ్య ప్రజలకు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి విద్యుత్ భద్రతా అంశాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలు భద్రతా అంశాలపై దృష్టి సారించాలని తెలుపుతూ విద్యుత్ పరికరాలను ఎర్తింగ్ చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగినా, విద్యుత్ సరఫరా సమస్యలు వంటి అత్యవసర సమయాల్లో 1912 నెంబర్ లో సంప్రదించాలన్నారు. ఐఎస్ఐ-సర్టిఫైడ్ కెపాసిటర్లను ఉపయోగించడం ద్వారా శక్తి సామర్థ్యం పెరిగి, విద్యుత్తును ఆదా చేయవచ్చన్నారు. సురక్షిత పద్ధతుల ద్వారా సున్నా ప్రమాద లక్ష్యాన్ని సాధించడం తమ కర్తవ్యమన్నారు.

## మద్యం మత్తులో యూరియా లారీ డ్రైవర్.

### రైతుల కోసం లారీని నడిపిన ఖాకీలు.

### శభాష్ పోలీస్ అంటూ ప్రజల ప్రశంశలు.



కేసముద్రం, సెప్టెంబర్ 11పల్లె వెలుగు): మద్యం మత్తులో తూలుతున్న యూరియా లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి రైతులు ఇబ్బందులు పడకూడదని ప్రజల రక్షణ కోసం వచ్చిన పోలీసులే లారీ డ్రైవర్ అవతారం ఎత్తి లారీ స్టీరింగ్ తిప్పి ఆలస్యమైనా రైతులకు యూరియా అందేలా చేశారు. గురువారం కల్వల గ్రామానికి రావాల్సిన 220 బస్తాల లారీ నిరీ?త సమయానికి రాకపోవడంతో అధికారులు, రైతుకు ఒకింత ఆందోళనకు గురయ్యారు. టోకెన్ విధానానికి బదులు పట్టా పాస్ పుస్తకాల ఆధారంగా యూరియాను జిల్లా అధికారుల ఆదేశాలతో రైతులకు పంపిణీ చేస్తున్నారు. గురువారం ఇవ్వాల్సిన రైతుల జాబితాను అంతకుముందే తెలపడంతో రైతులందరూ యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. ఎంతకు లారీ రాకపోవడంతో ఆరా తీయగా లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ తీయలేని నిస్సహాయ స్థితిలో ఉండగా, విషయం తెలుసుకున్న కేసముద్రం బ్లూకోట్ కానిస్టేబుల్ అలీం లారీని తానే స్వయంగా నడిపి లారీని గమ్య స్థానానికి చేర్చారు. ప్రజల కోసం విధి నిర్వహణ అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదని, అవసరమైనప్పుడు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమేనని పోలీసులు నిరూపించారు. స్వయంగా ఖాకీలే స్టీరింగ్ పట్టి, లారీని కేసముద్రం మీదుగా కల్వల లోని గమ్యస్థానానికి సురక్షితంగా చేర్చి అందరి మన్ననలు అందుకున్నారు. వారి సేవానీరతికి ప్రజలు శభాష్ అంటూ ప్రశంసించారు.

## అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11పల్లె వెలుగు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, ములుగు జిల్లా (కార్యనిర్వాహక మరియు మంత్రివర్గ) జిల్లా అటవీ అధికారి నిర్వహించిన రక్తదాన శిబిరంలో 66 మంది (ములుగు-35, ఏటూరునాగారం-31) సభ్యులు అటవీ రక్షణలో ప్రాణాలను త్యాగం చేసిన అటవీ సైనికులకు నివాళులు అర్పించడానికి రక్తదాన శిబిరం నిర్వహించారని అటవీ శాఖ అధికారులుతెలియ జేయడమైనది .అంతేకాకుండా, అటవీ శాఖ సిబ్బంది ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్నిజరుపుకుంటారు, అడవులు, చెట్లు మరియు వన్యప్రాణులను రక్షించడంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అపూర్వ వీరులను గౌరవిస్తారు. ఇది కేవలం జ్ఞాపకార్థ దినం కాదు, ప్రకృతిని కాపాడటం మన ఉమ్మడి బాధ్యత అని ఈ దినం గుర్తు చేస్తుంది.దీని విజయం అడవుల కీలక పాత్ర గురించి ప్రజలకు అవగాహన పెంచడం, పరిరక్షణ ప్రయత్నాలలో పాల్గొనడాన్ని ప్రేరేపించడం మరియు ఆరోగ్య శాఖ సహాయంతో ములుగు జిల్లాలో రక్తదాన శిబిరం వంటి కార్యకలాపాల ద్వారా పచ్చదనం, స్థిరమైన భవిష్యత్తు కోసం పనిచేయడానికి భవిష్యత్ తరాలను ప్రేరేపించడంలో ఉపయోగపడుతుందని వారు తెలిపారు

## ప్రతి దరఖాస్తును పరిశీలించి భూ రికార్డులను రూపొందించాలి


### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11( పల్లె వెలుగు) ములుగు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి సాదాబైనామాల దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, భూ పరమైన వివాదాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యు సదస్సులో వచ్చిన సాదాబైనామ కు సంబందించిన దరఖాస్తులు ఎన్ని, అందులో ఎన్ని నోటీసులు జనరేట్ చేసి సర్వే ప్రక్రియ పూర్తి చేశారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి, పెండింగ్ కి గల కారణాలను కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు.ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి, వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓ లాగిన్ లో ఉన్న విరాసిత్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, పేరు, సర్ నేమ్ , తదితర పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని, అదేవిధంగా భూ భారతి అప్లికేషన్లో నమోదవుతున్న సాదా బైనామాలు, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, గ్రీవెన్స్ దరఖాస్తులు వాటి పరిశీలన, ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేనల్లుడు చేతిలో మేనత్త హతం.

### చొక్కాల గ్రామంలో దారుణం.



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11( పల్లె వెలుగు) ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీఆర్కే పురం గ్రామ పంచాయతీ పరిధిలో గల చొక్కా ల గ్రామంలో గురువారం ఉదయం దారుణ హత్య జరిగింది. మేనల్లుడు కొండ గొర్ల విజయ్ అనే యువకుడు చేతిలో మేనత్త కొండగొర్ల ఎల్లక్క 65 సం. ను పదునైన ఆయుధం తో ఇంటి సమీపంలోని, సిమెంట్ రోడ్డుపై తలపై, మెడపై నరకడంతో అక్కడికక్కడే మృతి చెందారు. చెడు అలవాట్లకు బానిసైన విజయ్ డబ్బులు కోసం మేనత్త తరచూ గొడవ పడేవాడు. మెడలో ఉన్న బంగారం ఇవ్వమని వేధించేవాడు.అలాగే,కుటుంబంతో తరుచూ గొడవలు పడేవాడు. విజయ్ తండ్రి కొన్ని సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. అప్పట్లోనే తండ్రి మ్రుతి పై కూడా పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. మాదకద్రవ్యాలు కు అలవాటు పడిన విజయ్ జులాయిగా తిరుగుతూ, తరచూ మేనత్తతో గొడవలు పడేవాడు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం పదునైన ఆయుధంతో మేనత్త ఎల్లమ్మ ను దారుణంగా నరికి చంపాడు. అని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని, దర్యాప్తు ప్రారంభించారు. వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కే. తిరుపతిరావు జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం, వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చొక్కాలచుట్టుపక్కలగ్రామాల్లోదారుణ హత్య సంఘటన, ప్రజలలోకలకలం రేపింది.

## జనసేన బీమా... కార్యకర్తలకు ధీమా...

### క్రియాశీల కార్యకర్తలకు అండగా జనసేన పార్టీ

### ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్తల ఒక్కో కుటుంబానికి 5 లక్షల చెక్కులు పంపిణీ చేసిన.. జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య.

### పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు : ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య



సిరివెళ్ల(పల్లె వెలుగు0ంతంతంతంతంత) జనసేనా పార్టీ కోసం పనిచేసే జనసేన క్రియాశీల కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య పేర్కొన్నారు. గురువారం ఆళ్లగడ్డ మండలం , బాచాపురం గ్రామం ఆకుల పెద్ద శ్రీనివాసులు కుటుంబానికీ మరియు సిరివెళ్ల మండలం, గుంప్రమానిదీన్నే గ్రామం ముక్కమల్ల గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ గారికి, కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు గారికి మరియు ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ ఐ.టి కోఆర్డినేటర్ జమ్మలదీన్నే మామిళ్ల సుధాకర్ గారికి, వాలంటరీలకు బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున, రెండు కుటుంబాలకు10 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన క్రియాశీల కార్యకర్తలకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు, కార్యకర్తల మృతి బాధాకరమన్నారు. వారి సేవలు మరువలేనివన్నారు. జనసేన పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీ అధినేత, డిప్యూటీ సి.యం పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తలకు జనసేన క్రియాశీల సభ్యత్వం ద్వారా బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారన్నారు, కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, బాధిత కుటుంబ సభ్యులు పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మైలేరి సురేఖ, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, బావికాడి గురప్ప, చైతన్య, వెంకటరాముడు, గోవిందు, సురేష్, నరేంద్ర గౌడ్ ,చిన్న పెద్దయ్య శ్రీనివాసులు, రామస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి ఎస్.జి.ఎఫ్ ఆర్చరీ క్రీడలకు కోట పాఠశాల విద్యార్థులు

### విద్యార్థులు చదువుతూ పాటు క్రీడల్లో రాణించాలి : కౌసల్య బాయి





నందికొట్కూరు సెప్టెంబర్ 11 ( పల్లె వెలుగు పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోట నందు పదవ తరగతి చదువుతున్న దేశావత్ దీపక్ నాయక్,కంభం సాయి చరణ్ లు గురువారం కర్నూలు నగరంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఔట్ డోర్ స్టేడియంలో జరిగిన 69 వ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -17 బాలుర ఆర్చరీ సెలెక్షన్స్ లో చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య బాయి తెలిపారు. ఈ ఎంపికల ను ఉద్దేశించి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ మాట్లాడుతూ దీపక్ నాయక్ రికర్వ్ విభాగంలోనూ, సాయి చరణ్ కాంపౌండ్ విభాగంలోనూ ఎంపికయ్యారాని వీరు శ్రీకాకుళం లో జరుగబోయే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను మరియు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రథమ సహాయకులు సాలమ్మ , సరిత , లలితమ్మ , సరోజిని దేవి , శంషాద్ బేగం, లలిత కుమారి , అనితా శ్రీ, ఉపాధ్యాయులు వెంకట రమణ, ఈశ్వరయ్య , మల్లికార్జున రెడ్డి , రామిరెడ్డి, వెంకటేశ్వర్లు , నాగేశేషులు కంప్యూటర్ ఆపరేటర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

## విప్లవ ధృవతార..ఐలమ్మ కు ఘన నివాళులు



నందికొట్కూరు సెప్టెంబర్ 11(పల్లె వెలుగు తెలంగాణ సాయుధ రైతు పోరాటంలో దొరల పెత్తనానికి ఎదురొడ్డి పోరాడి,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత , సామాజిక ఆధునిక పరిణామానికి దారి చూపిన స్త్రీ ధైర్యశాలి కామ్రేడ్ ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం రాత్రి నందికొట్కూరు పట్టణంలోని పటేల్ కూడలిలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి రఘురాం మూర్తి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం మూర్తి మాట్లాడుతూ భూమికోసం భక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతు పోరాటానికి సూర్తినిచ్చిన వీర వనిత, ధీశాలి ఐలమ్మ అని ఆమె పోరాట సూర్తి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజా సమస్యలపై గళమెత్తి పోరాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. కామ్రేడ్ ఐలమ్మ పోరాట సూర్తి భావితరాలు గుర్తించుకోవాలని, ఆమె పోరాట సూర్తిని ఆదర్శంగా తీసుకొని, ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైష?వి కళాశాల ప్రిన్సిపల్ కొరముట్ల రవీంద్రబాబు, ఏఐటియుసి నాయకులు శంకర్ నాయుడు, ఉస్మాన్ భాష, ప్రతాప్, మధు, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో నీటమునిగిన పంటలు.. నష్టపోయిన రైతు



బనగానపల్లె సెప్టెంబరు 11పల్లె వెలుగు గురువారం తెల్లవారుజామునుండి బనగానపల్లె నియేజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. దింతో మినుము, వరి,కంది పంటలు నీటమునిగాయి. కొలిమిగుండ్ల, సంజామల మండలాల్లో కురిసిన వర్షానికి వాగులు, వంకలు ప్రమాదస్థాయిలో ప్రవహించాయి. కొలిమిగుండ్ల మండలం కలవటాల వద్ద వాగు ఉదృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయము సంజామల మండలంలోని పాలేరు వాగు ఉదృతంగా ప్రహించింది. ఈ వర్షంతో మినుము, కంది, వరి పంటలు నీట మునిగి రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని రైతులు వాపోయారు.

